Reg. No. 1118. విడిపత్రిక 2 అణాలు.

ఆంధ్రపత్రిక

315929

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Monday, 1-11-1943 No. 177

అతిథులకు అపచారమొనర్చినందుకు క్షమాపణకోరుడు

ఆందోళన మానవలెనని కన్నడసోదరులకు శ్రీ తిమ్మప్ప శెట్టిగారి విజ్ఞప్తి

బల్లారి, అక్టోబరు 30:—

"ఈ ఆందోళనను మానుడు. మీ గృహమునకు అతిథులుగా వచ్చిన ఆంధ్రసోదరులకు అనవసరముగా అపచారముచేసినందుకు క్షమాపణ వేడుడు. ఇట్లు చేయనిచో కర్ణాటకులకు తీరని అపఖ్యాతి కలుగును" అని ఉద్బోధన గావించుచు బల్లారిలో జరిగిన 23-వ ఆంధ్రమహాసభ ఆహ్వానసంఘాధ్యక్షుడగు శ్రీ తిమ్మప్పచెట్టిగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఆంధ్రమహాసభ నిచ్చట సమావేశపరచినందులకు కన్నడపత్రికలు నిందాగర్భితములగు విమర్శలు గావించుట కలవరము కలిగించుచున్నది. కేల్‌కారు పరిష్కారమును భగ్నపరుచుట మా ఉద్దేశ్యమెంతమాత్రమునుకాదని సర్. విజయాగారును, నేనును ప్రకటనలు గావించియుంటిమి. ఈ ప్రకటనల మూలకముగా కన్నడ ప్రజల ఆందోళన చల్లారునని మేము ఆశించియుంటిమి. కాని మా ఆశలు అడియాశలైనవి. బాధ్యతగల పత్రికలలో నొకటగు సంయుక్త కర్ణాటక ఈ ఆందోళనలో చేరుటచేత, కన్నడదేశమునందలి ఉన్నత వర్గములవారు సైతము స్థితిగతులనుగూర్చి ఎట్టి అపోహలకు లోనగుచున్నారో స్పష్టము కాగలదు.

కేల్కారు అవార్డు

కేల్‌కారు ఎవార్డుద్వారా బల్లారి జిల్లా మూడు ఆంధ్ర తాలూకాలుగాను, ఆరు కన్నడ తాలూకాలుగాను విభజింపబడెననియు, బల్లారి కర్ణాటక తాలూకాలోనిదనియు, ఈ కారణముచేత బల్లారిలో సభ జరుపుట కేల్‌కారు ఎవార్డుకు భిన్నమనియు కన్నడ సోదరులు వాదించుచున్నారు. ఈ సందర్భమున కొన్ని విషయములను జ్ఞాపకముంచుకొనవలసియున్నది. (1) జనాభాక రాజకీయసంస్థ పరిపాలనా సౌకర్యమునకై చేసికొన్న ఆంతరంగిక యేర్పాటు ప్రభుత్వమువారినిగాని, అన్ని పార్టీలవారితో కూడియున్న ఆంధ్రమహాసభనుగాని బంధింపజాలవు. (2) సరిహద్దుల నిర్ణయము జనాభా లెక్కలపై నాధారపడియుండును. కేవలము కొన్ని సభలు జరిపి వంతమాత్రమున యిందుకు భిన్నముగా ఆంధ్రులకు యెక్కువ హక్కులు చేకూరబోవు. (3) బల్లారి కర్ణాటక ప్రాంతములోనిదని వాదమునకుగాను అంగీకరించినను బల్లారి జిల్లాలో 8 లక్షల ఆంధ్రులు 6 లక్షల కన్నడులు కల్గి కన్నడులు తయారు చేసినలెక్కల వల్ల తెలియుచున్నది. కన్నడ ప్రాంతములో సమావేశము కాగూడదని మైసూరులోనున్న ఆంధ్రులను యిట్లు శాసించుటవల్ల భవిష్యత్ కర్ణాటరాష్ట్రమునందలి స్థితిగతు లెట్లుండునో స్పష్టమగుచున్నది.

రాయలసీమయందలి 5 జిల్లాలకు (బల్లారిలో నున్నమూడు తాలూకాలతో సహా) సుంతకలు కూడలిస్థలమగుటచేతను, బల్లారి సుంతకలుకు కడుచేరువ నుండుట చేతను బల్లారిలో సభ జరుపుట రాయలసీమవారి కందరికిని సౌకర్యముగా నుండును. ఇందువల్లనే సభ యిచ్చట జరుపబడెను. హిందూ ధర్మము ననుసరించి మన ఆంధ్రసోదరులను బల్లారికి హృదయపూర్వకముగా నాహ్వానించుట కన్నడిగల పరమధర్మమై యుండెను. ఈ కారణముచేతనే, నా మాతృభాష కన్నడమైనను నేను ఆహ్వానసంఘాధ్యక్షుతను అంగీకరించి, సభను జయప్రదముగా నిర్వహించు బాధ్యతను తలదాల్చితిని. కేల్‌కారుగా రిచ్చటికి వచ్చినప్పుడు కన్నడుల పక్షము వహించి నేను చురుకుగా పనిచేయుంటివని కన్నడ సోదరులు జ్ఞాపకముంచుకొనవలెను. ప్రాంతముల విభజన సమస్యను ఆంధ్రమహాసభవారు విచారింప బూనుకొనకపోవుటచే, సరిహద్దుల నిర్ణయసమయమున కన్నడులవలంబింపగోవు వైఖరియిప్పుడు ఆంధ్రులకు ఆహ్వానమొసంగుట కెంత మాత్రము ప్రతిబంధకము కాజాలదు. అ. భా. ముస్లిమ్‌లీగు సభ మద్రాసులోను, హిందూమహాసభ మధురలోను, బొంబాయి రాష్ట్రమునందలి అఖిల కర్ణాటకసభ పోలాపూరులోను జరిగియుండెను. ఇతరుల ప్రాంతములను తమ ప్రాంతములలో కలుపుకొనుటకీ సభలు ఆయా ప్రదేశములలో జరిగియుండలేదు. తమ ప్రాంతముల యందలి ప్రజల వైజ్ఞానిక బంధనములను బలపరుచుటకవి జరిగియుండెను.

కన్నడులు తప్పత్రోవలోబడిరి

భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతమునకు విఘాతము కలిగింపకలెనను ఉద్దేశ్యముతో కొందరు ఆందోళనాపరులు పన్నిన కుతంత్రములలో యాయకులగు నాకన్నడ మిత్రులు తగుల్గొనినట్లు కనబడుచున్నది. రావు బహదూర్ వై. మల్లేశ్వరప్ప మున్నగువారు కొందరు మొదట ఈ ఆందోళనకు తోడ్పడినను ఈ ఆందోళన మెంత అవివేకమో, హిందూధర్మమునకును, ప్రజాప్రతినిధి ప్రభుత్వ శత్రువులకును యెంత విరుద్ధమో తెలిసికొని తరువాత దానితో సంబంధము త్రెంచుకొనుట సంతోషదాయకము. కర్ణాటమహాసాయకు లిప్పుడు కారాగారమునం దుండుటచే, బాగుగా నాలోచించి గాని యిట్టి సునిశితమగు వ్యవహారములలో యువకులు చర్య గైకొనరాదు. కర్ణాటకము నందలి దైనికపత్రికలు నిజమో అబద్ధమో తెలిసికొనకుండ ఆసత్యవార్తలను ప్రకటించుట ఆశ్చర్యము కలిగించుచున్నది. ఆహ్వానసంఘాధ్యక్షుతకు నేను రాజీనామా నిచ్చితినియనియు, బళ్ళారి మునిసిపల్ సంఘము సర్ విజయాకు ఆహ్వానపత్రము నొసంగు సూచనను నిరాకరించెననియు, నల్ల జండాల ప్రదర్శనములు భారీ ఎత్తున జరిగెననియు అవి వ్రాసెను. ఈ ఆందోళనను సాగించు ప్రయత్నములును, ఆంధ్రులను దూషించు ప్రయత్నములును యింకను పత్రికలలో జరుగుచునే యున్నవి.

సహచరులతో సహా గాంధి విడుదల

వేవెలుకు న్యూస్టేట్స్‌మన్ సూటి ప్రశ్న

లండను, అక్టోబరు 31:—

ఖైదు నివారణకు తక్షణమే చర్యలు గైకొనుచున్న వేవెల్ ప్రభువును న్యూస్టేట్స్‌మన్ అండ్ నేషన్ అభినందిస్తూ ఇల్లస్ట్రాస్తోంది:—"ఇంతటితో చాలదు. భారత ప్రజల సహకారము లేనిచో సమస్యను పరిష్కరించుట సాధ్యమా అని మేము శంకించుచున్నాము. గాంధీజీని, వారి సహచరులను విడుదల చేయు వేవెల్ సాహసించునా?

శత్రుస్థావరాలపై దాడి

క్యానెల్ పరిశ్రమకు అపారనష్టం

లండను, అక్టోబరు 31:—

బ్రిటిషు విమానాలు ఉత్తర ఫ్రాన్సు మీదికి యీవారం దాడిజెయగా రెండు జర్మను విమానాలను నాశమొనర్చెను. అని చెరోబ్రిడ్జ పెనిన్సులాలో లెస్సేపద్ద విమానాశ్రయమునకై ల్యేలక్యోలను బాంబుచేసెను. రెండు పోరాటవిమానాలు తప్పిపోయెను.

పశ్చిమమున ఆక్రమిత ప్రదేశాలలో లక్ష్యాలను బ్రిటిషువిమానాలు బాంబుచేసెనని యీవారం జర్మనుల ఆధీనమునన్నన్ హ్యారిస్ రేడియో చెప్పెను.

అక్టోబరు 22 వ తేదీ రాత్రి బ్రిటిషు విమానాలు క్యానెల్ పట్టణమునగల పరిశ్రమశాలలను బాంబుచేసి ఎనిమిదిరోజులగుచున్నా ఈ ఆశిథిలాలు యింకా మండుచునే యున్నవి. పట్టణమున అతిపెద్దమంటలు చెలరేగి, అక్కడి పరిశ్రమలను సర్వనాశనమొనర్చెను. పరిసరప్రాంతాలలోని పరిశ్రమలకు కూడా అపారనష్టమేర్పడెను. రైలు బండ్లు తయారగు ఫ్యాక్టరీలు, గూడ్సుస్టేషను, ప్రధాన ప్రయాణికులస్టేషను వైమానిక ఫ్యాక్టరీ మున్నగునవి విశేషముగా దెబ్బతిని చాలాపాడైనవి.

ఇంగ్లాండువై విమానదాడి

లండను, అక్టోబరు 31:—

విమానశాఖ మంత్రివర్గ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

నిన్న రాత్రి కొద్ది సంఖ్య శత్రువిమానాలు ఇంగ్లాండు. ఆగ్నేయ కోస్తాను దాటినవి. వాటిలో కొన్ని విమానాలు లండను ప్రాంతమునకు రాగల్గెను. శత్రు విమానాలు బాంబులను అక్కడక్కడ పడవేసెను. కొద్దిగా ఆస్తిప్రాణనష్టాలు కలిగెను. రెండు శత్రువిమానాలను మన మస్కిటో విమానాలు ఛానెలులో కూల్చెను.

లండనులో వైమానిక

లండను ఏరియాలో విమానదాడి కొద్దిసేపే జరిగెను. విమానఘ్న శతఘ్నులు ఏకధాటితో శత్రువిమానాలపై అగ్నిగోళమును గుప్పించెను. థేమ్సు ముఖద్వారంవద్ద గల ఫిరంగులుకూడా శత్రువిమానాలమీద తీవ్రముగా గుండ్లను ప్రేల్చెను. లండనుమీద ఒక జర్మనువిమానం నాశమయ్యెను. మరొకవిమానానికి దెబ్బతగిలియుండు నని ఎంచబడుచున్నది.

యుద్ధానంతరం ఐరోపావ్యవస్థ

అన్నిసమస్యలు పరిష్కరింప త్రైరాజ్య ప్రతినిధుల సంఘం

మాస్కోసమావేశంలో ప్రధాననిర్ణయం

లండను, అక్టోబరు 31:—

ఆక్రమిత యూరప్‌లోని దేశాలు విముక్తి నొందడంతో ఏర్పడే సమస్యల నెప్పటికప్పుడు పరిష్కరించుతూ వుండడానికి బ్రిటన్, అమెరికా, రష్యా ప్రతినిధులతోకూడిన ఒకసంఘాన్ని నియమించడం అవసరమని మాస్కో సంభాషణలలో నిర్ణయింపబడినట్లు రూటరు విలేఖరి తెలుపుచున్నాడు.

ఇది మెడిటరేనియన్ కమిషన్‌మాదిరే పనిచేస్తుంది. ఈ సంఘం ప్రప్రథమంలో చేసే పనులలో ఫ్రాన్సుకు తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం. ఇందుకు సంబంధించిన ప్రాథమిక విషయాలమీద అంగీకారం ఇదివరకేకుదిరింది. మాస్కోలో జరిగిన నిర్ణయాలన్నిటిలోను ఇది ముఖ్యమైనది.

సైనిక విషయాలగూర్చి కొత్త నిర్ణయాలు జరుగలేదు

మాస్కో, అక్టోబరు 31:—

మాస్కో సమావేశంలో స్థానిక వ్యవహారాలకు సంబంధించినంతవరకూ ఏమీ కొత్త నిర్ణయాలు జరుగలేదని ఇచట అధికారులు చెప్పేమాటల వల్ల విదితమౌతున్నవి. సైనిక వ్యూహానికి సంబంధించిన అన్ని విషయాలనూ గమనించే వొడంబడిక జరిగిందని, ప్రస్తుతపు ఏర్పాటులకు మార్పాలని ఏ పక్షము పట్టుపట్ట లేదనీ, విషయపరిజ్ఞానంగలవారొకరు చెప్పినారు. "మొదట సైనిక విషయాలను సమగ్రంగా తెలుసుకోడానికి చర్చలు జరిగాయి. ముందు తీయబోవు నిర్ణయాల కీ విషయపరిజ్ఞానం అత్యవసరం. ఆ పని సంతృప్తికరంగా జరిగింది" అని కూడా వారే అన్నారు.

స్టాలినుగారివిందు

లండను, అక్టోబరు 31:—

శనివారంరాత్రి మార్షల్ స్టాలిన్ క్రెమ్లిన్ భవనములో కార్డిల్‌హల్, ఆంతోనీ ఈడన్ ప్రభృతుల గౌరవార్థం ఒకవిందు చేసినారు.

మాస్కోలోని రాయిటర్ ప్రత్యేక విలేఖరి విందు చాలా జయప్రదంగా జరిగిందనీ, మార్షల్ స్టాలిన్ ఇటలీలో యుద్ధంచేస్తూవున్న పంచమ అష్టమసైన్యాల విజయాన్ని ఆకాంక్షించుచూ పానీయమును త్రాగినారని వ్రాస్తున్నాడు. మూడుదేశాల ప్రతినిధుల సమక్ష సంపూర్ణసామరస్యం ఏర్పడినట్లు, సఖ్యత కుదిరినట్లు అచటి వాగ్గోరణివల్ల విదితమైంది.

స్టాలిన్ ఉపన్యాసం

విందు సందర్భంలో మార్షల్ స్టాలిన్ సమష్టి యుద్ధనిర్వహణంలో జనరల్ మాంట్గమరీ, జనరల్ మార్క్‌క్లార్క్‌ల కృషిని ప్రస్తుతించుతూ మాట్లాడారు.

"మనం మన వాకాదళాలను గురించి ఎక్కువగా మాట్లాడం. అయినా ఆ దళాలు నిర్వహిస్తూఉన్న కార్యభారాన్ని మనం గమనించకపోలేదు" అన్నారు.



ప్రెసిడెంటు రూజ్‌వెల్ట్, ప్రధాని చర్చిల్ ప్రభృతులను ప్రస్తుతించుచూ మార్షల్ స్టాలిన్ మొట్టమొదట విందును పక్కనించినారు. తరువాత రష్యాకు వచ్చిన బ్రిటిషుమిషను అధిపతి లెఫ్టినెంటు జనరలు గిఫార్డు ఎర్రసైన్యాన్ని స్తుతించారు. జినీపరునదిని దాటగల సేతువును రెడ్ ఆర్మీయే అన్నారు. మాలటావ్ గారు సమావేశ అధ్యక్షభారము సమర్థతతో సంతృప్తికరంగా నిర్వహించారని ఈడెనుగారు చెప్పారు.

సోవియటు ప్రభుత్వాధికారు లందరూ, చాలా మంది సైనికోద్యోగులూ, విందుకు హాజరైనారు.

విదేశాంగ కార్యదర్శుల సంప్రతింపులు

ఈ వారాంతం విరామం ఎరుగక పని చేసినారు, ముస్సరు కార్యదర్శులున్నూ.

క్రిందటి రాత్రి కాన్ఫరెన్సు భవనంనుంచి ఏశాయికీ బ్రిటిష్ రాయబారి కాంస్యాలయం వద్ద జరుగుతూ ఉన్న విందువద్దకే వచ్చినారు అంతోనీ ఈడెన్, బ్రిటిషు విదేశాంగ కార్యదర్శి, రష్యాలోని వైనా రాయబారిని కలుసుకొని, కరస్పర్శగావించి, కొంతసేపు ఉత్సాహంగా సంభాషించారు.

"సమావేశం ఎలా జరుగుతూ ఉంది" అని రాయిటర్ విలేఖరి ఆ రాయబారిని అడిగా, "నా జీవితంలో ఈలాంటి సుదినం మరొకటి లేదు." అని సమాధాన మిచ్చినారు.

బ్రిటిషు కార్యాలయంలో జరిగిన ఈ విందు కు సోవియటు ప్రముఖులు చాలామంది విచ్చేసినారు.

యుద్ధంలో ముమ్మరమైన దశ

జర్మనిలో ఏమైనా జరుగవచ్చును

హాలిఫాక్సుప్రభువు అభిప్రాయాలు

వాషింగటన్, అక్టోబరు 31:—

ఆదివారంరాత్రి జరిగిన పత్రికాగోష్ఠిలో అమెరికాలోని బ్రిటిషురాయబారి హాలిఫాక్సుప్రభువు యూరపియన్ యుద్ధం మీద ఈ క్రింది అభిప్రాయాలను వెల్లడించినారు: "ఈ యుద్ధం ముమ్మరదశను సమీపించుతూ వుంది. జర్మనీపై వునుంచి ఏమైనా జరగవచ్చు. ఆస్థితికి మనం చేరుకున్నాం. కాని దీర్ఘయుద్ధానికి తయారుకావడం వివేకమైన పని. అనేక శక్తులు జర్మనీపై వొత్తిడిని ఎక్కువచేస్తూవున్నాయి. ఈ శీతాకాలంలోనే వాటి ఫలితాలను మనం చూడగలం. బాంబింగ్‌వల్ల జరిగిన ఉపద్రవ నష్టాన్ని చూస్తే ఏదేశం అయినా ఎంతకాలం నిలబడగలదని అందరికీ ఆశ్చర్యం కలుగుతుంది."

యుద్ధానంతరం జర్మనిస్థితి

యుద్ధం ముగిసింతరువాత నేటి జర్మనీ స్థితి ఎలావుంటుందని ప్రశ్నింపగా ఆవిషయాన్ని మాస్కోలో చర్చించుతూ వున్నారని జవాబిచ్చినారు. అమెరికన్ గృహరాజకీయాల్లో బ్రిటిషువారు జోక్యం కలిగించుకోరాదు' అనే వెండెల్ విల్కీగారి అభిప్రాయంతో తాను పూర్తిగా ఏకీభవించుతూ వున్నామని చెప్పారు.

హాలిఫాక్సుప్రభువు ప్రకటనను అధికారులు అతిశ్రద్ధగా పరిశీలించుతూ ఉన్నారని రాయిటర్ వాషింగటను విలేఖరి వ్రాస్తున్నారు.

ఇది బ్రిటిష్‌ప్రభుత్వ అభిప్రాయమా?

హాలిఫాక్సుప్రభువు తమ పరిశీలనలలో ఎప్పుడున్నూ చాలా శ్రోత్రియంగా వుంటారనీ, ఈ దఫా వారు బ్రిటిషుప్రధాని అభిప్రాయాలనే ప్రకటించి యుండవచ్చునని ఇక్కడ కొందరనుకుంటున్నారు. "హాలిఫాక్సు ప్రభువు తెల్పినవిషయం యథార్థమే అని వాషింగటన్‌కువచ్చే వర్తమానాలు ధృవపరుస్తూ వున్నవి. రానున్ని మూడుమాసాల్లో యుద్ధం చాలా తీవ్రంగా సాగవచ్చు. ఈలోపునే గొప్ప సంఘటనలు ఏవైనా జరగవచ్చు" అని మిలిటరీ పరిశీలకులు చెప్పుచున్నారు.

మాస్కోలో జరిగిన త్రైరాజ్య ప్రతినిధుల రహస్య సమావేశంలో బ్రిటిషువారు తెల్పిన అభిప్రాయాన్నే హాలిఫాక్సుప్రభువు ప్రకటించారని కొందరు ప్రముఖులు అంటున్నారు. రష్యన్‌లుకూడా ఈ అభిప్రాయం అంగీకరించినారనీ అందుకే రెండవ రంగారంభంగురించి పట్టుబట్టలేదనీ అందుకు కారణం, సెలక్రితం యూరప్‌పై సాగించవలసిన ప్రచండదాడిని గురించిన ప్లానులు రష్యనులకు సంతృప్తికరంగా వుండడమే అని ఇచట అభిప్రాయ పడుచున్నారు.

క్రిమియాను రష్యనులు సమీపిస్తున్నారు

5 నెలలో 12 వేల జర్మనుటాంకుల నష్టం

మాస్కో, అక్టోబరు 31:—

క్రిమియా ద్వీపకల్పమునకు పశ్చిమ ప్రవేశమార్గమైన పెరికోపు భూసంధివద్ద చాలా బలమైన సేనలను జర్మనులు చేర్చుచున్నారు. టవారిచెస్కుగరువుల మీదకు రష్యను సేనలు దండెత్తివస్తున్నాయి. 20 గంటలలో రష్యనుసేన 20 మైళ్లు ముందుకు పోగల్గెను. నేడు క్రిమియాకు ఫిరంగిబారు దూరంలో రష్యను సేనలున్నవి. క్రిమియా నుండి పిచెడిగాలిలో రష్యను దెండా ఎగురుతోంది. జర్మనులు పెరికోపుకున్నూ గెనిచెస్కుకున్నూ మధ్య చాలా ఘోరంగా ఎదిరించి పోరాడుతున్నారు. క్రిమియానుండి యీ జర్మను సేనలు వచ్చి పోరాడుచున్నవి.

నీపరునదిని నికోపోలు పట్టణం వద్దను కాకోవ్కావద్దను దాటవచ్చును. ఈ ప్రాంతములకు రష్యను సేన పురోగమించుచున్నది. జర్మను సైనికశ్రేణి ఇచట నీపరునదీ ప్రాంతములలో జర్మనుశ్రేణి ఛేదింపబడినది. ఇది చాలా ఊబిసేల. ఇది సముద్రమునకు సమీపంగాఉన్న కయ్య భూమి. దీనినే శివాష్ కోస్తా అంటారు. ఇచట జర్మనులు కందకములు త్రివ్వి ఫిరంగులను స్థాపించి చాలా కట్టుదిట్టము చేసికొనియున్నారు. క్రిమియాలోనికి ప్రవేశించుట కిది మార్గం. ఇచటనున్న జర్మనుసేనలను పార్శ్వ వ్యూహంగా రష్యనులు ఆవరించుటవల్ల జర్మను సేనలు తప్పించుకొని పారిపోలేక తుదివరకు పోరాడవలసిన స్థితిలో ఉన్నవి. జర్మను సైనికులు ఇచట అపారంగా హతమవుతున్నారు. రస్తాలన్నీ జర్మను శవాలతో నిండియుండున్నవి. మిగిలిన జర్మను సైనికులు యుద్ధఖైదీలుగా పట్టుపడుచున్నారు.

గత 5 దినములనుండియు యీ మైదాన ప్రాంతంలో రష్యను దాడి జరుగుచున్నది ఈ ప్రాంతంలో సగం రష్యనులు ఆక్రమించారు.

ఆక్రమింపబడిన పట్టణములు

ఈ ప్రాంతంలో (1) శివాష్‌కోస్తాకు 10 మైళ్లు ఉత్తరంగా వున్న నోవోట్రాయిట్స్కము ఆక్రమింపబడెను, ఇది పెరికోపు కున్నూ గెనిచెస్కుకు మధ్యగా ఉన్నది. ఇది గాక (2) పెరికోపునకు దగ్గరగా బిరుక అనే పట్టణం కూడా ఆక్రమించిరి. ఇది నికోపోలుకు 24 మైళ్లు దక్షిణంగాఉంది. (3) పెరికోపునుంచి పెరెప్లాపుకుపోయే రస్తామీదనున్న చాప్లింకా అనే పట్టణాన్నికూడా రష్యనులు ఆక్రమించిరి. ఇది పెరికోపుకు 18 మైళ్లు ఉత్తరంగా ఉంది. (4) నోవో అలెగ్జెండ్రా అను పట్టణము గెనిచెస్కుకు వాయవ్యంగా 12 మైళ్ల లోఉన్నది. అవాష్ నుంచి క్రిమియాకు పోయె రస్తామీద ఇదికలదు. ఇదికూడ రష్యనుల వశమైనది.

పార్టిజాని అనే వైలుస్టేషనుకూడా రష్యనుల వశమయ్యెను. ఇచట జరిగెడి

(4 వ పేజీ చూడుడు)

బర్మాలో సైనికసమీకరణం ఇండియావై దండయాత్రకా?

జపానుచర్యలగూర్చి చైనామంత్రి హెచ్చరిక

చుంకింగు, అక్టోబరు 30:—

బర్మాలో జపానుసేనల సమీకరణగూర్చి విదేశీయ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చైనాప్రభుత్వ ప్రచురణశాఖా క్రొత్త మంత్రియగు డా॥ హెచ్. సి. లియాంగుగారిట్లు చెప్పిరి:—

చంకైషేకు జన్మదినోత్సవం

రూజువెల్టుగారి అభినందన సందేశములు

చుంకింగు, అక్టోబరు 31:—

చంకైషేకుగారి 56 జన్మదినోత్సవ సందర్భమున వారిని అభినందించుచు అమెరికా ప్రెసిడెంటగు రూజువెల్టుగారు సందేశమును పంపిరి. మీ నాయకత్వము క్రిందనే చైనా ప్రజలకు తిరిగి శాంతియను స్వాతంత్ర్యమును చేకూరగల వని ఆ సందేశములో తెలియజేసిరి.

అమెరికా యుద్ధకార్యదర్శియగు హెన్రీ స్టిమ్‌సనుగారు కూడా జయవాదములను పల్కుచు సందేశమును పంపిరి.

దండయాత్ర ప్రతిఘటనకు ముందుజాగ్రత్తఏర్పాట్లు

ఫ్రాన్సులో జర్మనుసేనాని ఉత్తరువు

స్టాకహోము, అక్టోబరు 31:—

ఎం. లవాలుగారు తన మంత్రివర్గంలో క్లిష్టస్థితి ఏర్పడునని భయపడుచున్నట్లు ఆఫ్టన్ డిన్నిగన్ పత్రిక జారిక్ విలేఖరి తెలుపుచున్నాడు. మిత్రసేనలు ఒకవేళ యూరోపులో దిగి దండయాత్ర సాగిస్తే ఆ దండయాత్రను ప్రతిఘటించటానికి ఎట్టి కఠినమైన ముందుజాగ్రత్త ఏర్పాట్లుచేయవలసియుండునో ఫ్రాన్సులోని జర్మను ప్రధాన సేనాని జనరలు వాన్‌రన్ స్టెట్ గారు ప్రకటించారనిన్నీ ఆ విషయమై లవాలు క్యాబినెటు సభ్యులసేకులు అసమ్మతి తెలుపుతూ వాటిని అంగీకరింపకున్నారనియు తెలుస్తున్నది. దండయాత్ర సమయమున ఫ్రెంచిపోలీసు దళమంతా జర్మనుసేన అధికారం క్రింద వ్యవహరించవలసినట్లును ఫ్రెంచి ఉద్యోగు లందరిని ఆరెస్టుచేసి జర్మనీకి మార్చవలసియుండునన్నిన్నీ ఎక్కడైనా విధ్వంసకచర్యలు జరిగేట్టయితే ఆయాస్థలమందలి అధికారులు అందుకు బాధ్యులనురుదనిన్నీ ఫ్రాన్సులో అంతటనూ రాత్రి 9 నుండి ఉద 7 వరకు కర్ఫ్యూ ఉత్తరువు అమలులో నుండుననిన్నీ జర్మనుసేనాని ఉత్తరువులు సూచిస్తున్నవి. ఎం లవాలుగారి పుడు కొత్త క్యాబినెటు మంత్రులను వెదకుచున్నారు.

లండను, అక్టోబరు 31:—

అనేక వేల జెక్ ప్రజలు యిక్కడ నేడు జెకోస్లావకియా స్వాతంత్ర్యపు అయిదవ వార్షిక దినమును జరిపిరి. డా॥ బేన్సుగారు హాజరైరి.

"ప్రిన్సు ఆఫ్ వేల్సు" నావను పైకి తీస్తున్నారు

జపానువారికి ఉక్కు తక్కువగా ఉంది

మెల్బోర్ను, అక్టోబరు 30:—

సింగపూరులో "ప్రిన్సు ఆఫ్ వేల్సు" అను 35 వేల టన్నుల బ్రిటిష్ యుద్ధనావను జపానువారు 1940 సం॥ డిసెంబరుమాసంలో మునిగి వేసిరి. దానిని జపాను ఇంజనీర్లు సముద్రగర్భమునుండి ఇప్పుడు పైకెత్తుటకు ప్రయత్నములు చేయుచున్నారు. దీనిని బట్టి చూడగా జపానువారికి ఉక్కు చాలా తక్కువగా నున్నదని ఆస్ట్రేలియాకు వచ్చిన వార్తలనుబట్టి తెలియుచున్నది. ఈ యుద్ధంలో ప్రతిసంవత్సరమున్నూ వెరశి 750 వేలటన్నుల పరిమితిగల జపానునావలు మునుచబడుచున్నవి. ఈ యుద్ధకాలంలో జపానువారు ఎన్ని నావలను నిర్మించుచున్నారో వివరములు తెలియుటలేదు. జపానువారికి నష్టమైన నావలకు బదులుగా కొయ్యతో నిర్మించిన నావలను ఉపయోగపరచుకొనుచు నాకానష్టమును భర్తీ చేయుచున్నారు. ఇచ్చియాస్టు ఇండీసుదీవులు చాలా చేరువలో అందుబాటులో ఉన్నప్పటికీ, అచటి లోహసంపదను జపానువారు వినియోగించుకొనుటకు తగినంత నాకాదళము వారికి లేదు.

నార్వేనుండి డెన్మార్కుకు జర్మను సేనలు

స్టాక్‌హోము, అక్టోబరు 31:—

సుమారు 18 వేల సైనికులుగల ఒక జర్మను డివిజను నార్వేనుండి తూర్పు రంగానికి పోతూ డెన్మార్కు చేరియున్నది. నార్వేలో యువక సైనికులకు బదులు జర్మనులు గత రెండు వారాలుగా పెద్దవారితో భర్తీ చేస్తున్నట్లు తెలుస్తున్నవి.

జబ్బుగా నుండకుడు!

దృఢముగాను, చలాకీగాను ఉండుడు

● మీరు కృశించిపోయినప్పుడు, మీరు చేయదల్చుకొన్న కార్యములను చేయలేరు. అప్పుడే మీరు వాటర్‌బరీస్ కాంపౌండును పుచ్చుకొనవలసినది. వాటర్‌బరీస్ శరీరమును బలపరచే పదార్థములను చేకూర్చును...రక్తమును వృద్ధి చేయు లివర్, మాట్టు సారములు. అది కృశించకేయు కైత్యములు, చిన్నచిన్న జబ్బులు మొదలయిన వాటినుండి కాపాడును. ఒక వాటర్‌బరీస్ కాంపౌండు డీసాను తెచ్చుకొని నేటినుండే సేవించుట ప్రారంభింపుడు.

వాటర్‌బరీస్ కాంపౌండు

మిమ్ముల నారోగ్యవంతముగా నుంచును

WANTED

ONE B. A. OR B. Sc., L. T. Assistant with Physics main and one Geography L. T. Assistant with History in B. A. and Geography training in L. T. Class. Scale of pay Rs. 65-5/2-100. Post is temporary for the present. Apply to Commissioner before 10—11—1943. The candidates should send a registration fee of Re. 1/- by M. O. along with the applications.

Adoni Municipal Office, 27th Oct. 1943. | (Sd.) Md. MEHDI HASAN, Commissioner.

EDUCATIONAL

RAJA LAKHAMAGOUDA LAW COLLEGE, BELGAUM.

REOPENS ON 10TH NOVEMber 1943. The college is affiliated to the Bombay University and admits students for the LL. B. examinations under the New course. Students that have passed the Intermediate Arts, Science or Commerce Examinations of the Bombay University or equivalent examinations of other Universities are admitted to the 1st LL. B. class. The LL. B. course extends over 2 years only

Eminent lawyers on the staff, well-equipped library, Healthy surroundings, personal attention, Decent hostel arrangements, tutorial guidance, separate messin. arrangements for South Indian students and peaceful and congenial atmosphere are some of the unique features of this College Food charges moderate.

Applications for admission to the College and hostels received from the 1st November 1943.

45, Thalakwadi, BELGAUM. | G. H. KELKAR Principal.

ఫ్యాక్టరీ అమ్మకము

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తా. పెదకూరపాడు గ్రామంలో శ్రీ కంటి కామాక్షి గ్రౌండునట్ ఫ్యాక్టరీ అనే పేర గల రెండు యకరములున్నర విస్తీర్ణములో అ॥ 97 లు పొడుగు అ॥48 లు వెడల్పుగల యినుపగడ్డలు టిన్ రేకులతో కట్టబడిన బిల్డింగుయున్నూ, యిందులో మార్నల్ పోర్టబుల్ 10 x 12 హార్సుపవరుగల ఇంజను బాయిలర్ యున్నూ, యిందుకు సంబంధించిన డిక్కీ కేటర్లు 2, పప్పుజల్లెడ, పంకా మధ్యయిరాలు గల ఫ్యాక్టరీని 15-11-43 తేదీలోగా అమ్మదలచినాము. గనుక కావలసినవారు యీ దిగువ అడ్రసు కొట్టువారి వద్దనువచ్చి వివరములు తెలుసుకోవలెను

మద్ది అప్పారావు, మద్ది పానకాలు, మర్చంట్సు, ఏలూరుబజారు, గుంటూరు. 26-10-43

ఉచితము

మా రేడియం న్యూనోల్డు, ఆభరణాలను అమ్మి నెలకు రు. 800/-లు గణించుకొనండి ఇది గీటురాతిపై అసలుబంగారంవలె నుండి తీగగాను, రేకుగాను చేయవచ్చును. 6 తులల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు క్రొత్త ఉంగరాలు శాంపిలుగా పంపబడును. క్యాటలాగు పూర్తివివరాలు ఉచితము. 2(2-111)

NEW GOLD WORKS Ltd., P. B. 240, Lahore.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురశువాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిన్యూచేయబడి చందా పేయ
బడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము
(30-6-43) రు. 27,57,336
రిజర్వు ఫండ్రా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/-లు నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎ. గోపాలఅయ్యర్, శెక్రటరి.

విశాఖపట్నమునకు న్యూస్ వెండరు కావాలి

విశాఖపట్నము నగరములో మా పత్రికలను వారిస్వంతబాధ్యతపై అమ్ముటకు న్యూస్ వెండరు కావాలి. స్థానికముగా మంచి పలుకుబడి, పత్రికా వ్యాపారములో అనుభవము కల్గి రూ 500/- లు ధరావతు చెల్లించగలవారు దరఖాస్తులు పంపగోరెదము.

* * *

ఈ దిగువ తెల్పిన రెండుస్థలములలోను మా పత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావాలి. స్థానికముగా మంచి పలుకుబడి కల్గి రూ. 150/- ధరావతు చెల్లించగలవారు వెంటనే దరఖాస్తులు పంపవలెను.

గూడూరు (నెల్లూరుజిల్లా)
గణపవరము (వ॥ గోదావరి)

మేనేజరు,
ఆంధ్రపత్రిక

గంటలపంచాంగం

స్వభాను వర్షి కార్తీక శు॥ పంచమి 1943 నం॥నవంబరు 2 మంగళవారం

మం॥ పం రా 3-17 మూల రా 10-28 వర్జ్యం ఉ 7-7 ల 8-39 కు.

శు॥ షష్ఠి నవంబరు 3 బుధవారం

బు॥ మ॥ రా 1-10 పూజ రా 9-5 వర్జ్యం ఉ 7-29 ల 9-0 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ కార్తిక శు॥ చవితి

సోమవారము

ఎగ్సిబిటరుల వ్యథలు

యుద్ధంవల్ల బాగా దెబ్బతిన్న దేశీయపరిశ్రమల్లో సినిమా పరిశ్రమ ఒకటి. ఈ పరిశ్రమకు ముఖ్యంగా కావలసిన రా ఫిలిమున్నూ, తక్కిన యంత్రసామగ్రినీ అమెరికా మొదలైన విదేశాలనుంచి దిగుమతి కావలసి వుండటంచేతనూ, యుద్ధంవల్ల ఈ దిగుమతులు సక్రమంగా అందకపోవటంచేతనూ ఫిలిముల వుత్పత్తి ఇప్పటికే సన్నగిలింది. ప్రధాన పట్టణాల్లో అంతటా అమలులో వున్న 'బ్లాక్-అవుటు' నిబంధనలవల్ల నేమి, తలకుమించిన ఎంటర్టయిన్ మెంటు పన్నువల్లనేమి, పరిమితమైన విద్యుచ్ఛక్తి సరఫరావల్ల నేమి, కఠినమైన ప్రభుత్వంవారి సెన్సారింగు పద్ధతులవల్ల నేమి ప్రొడ్యూసరులతోబాటు, థియేటరు యజమానులు కూడా అనేక కష్టనష్టాలకు లోనౌతున్నారు. వీటికితోడు ప్రతి థియేటరు నిర్వాహకుడున్నూ మామూలు కార్యక్రమంతోబాటు ప్రతినిత్యమూ రెండువేల అడుగులకు తక్కువ కాని యుద్ధప్రచారకచిత్రాన్ని ప్రదర్శించవలసిందిగా ప్రభుత్వంవారొక ఉత్తరువు చేశారు. ఈ ఉత్తరువు సహేతుకమైందికాదని నీ దీనివల్ల ప్రభుత్వంవారి వుద్దేశం నెరవేరటమే అనుమానాస్పదమని మే మిదివరకు విమర్శించాము. ఇండియా మోషను పిక్చరు సొసైటి ఎగ్సిబిటరుల సంఘానికి అధ్యక్షుడైన శ్రీ కె. యం. మోడీగారు మొన్నటి దినం బొంబాయిలో మాట్లాడుతూ ఈ వుత్తరువును ఉపసంహరించవలసిందని భారత ప్రభుత్వంవారిని కోరారు.

భారతదేశంలో వుండే మొత్తం 1200 సినిమాలలో 300 థియేటరులు ప్రత్యేకం ఆంగ్ల చిత్రాలను ప్రదర్శించేవి. మిత్రరాజ్యాల యుద్ధప్రయత్నాలకు సహాయపడేటువంటి చిన్నచిన్న చిత్రాలను ఈ థియేటరులు మామూలుగా ప్రదర్శిస్తూనే వున్నవి. ఇవిగాక, ప్రత్యేకం భారతదేశ చిత్రాలనుమాత్రం ప్రదర్శించే నాలుగువందల పెద్ద థియేటరులలో యుద్ధప్రచారక చిత్రాలు చూపబడుతూనే వున్నవి. శ్రీ మోడీగారిచ్చిన దామాషానుబట్టి రోజుకు సగటున పదిహేను నిముషాల చొప్పున ఈ ప్రచారక చిత్రాలను ప్రదర్శించేట్టయితే, సంవత్సరం మొత్తం మీద యాభై లక్షల రూపాయలను సినిమాలు ఇందుమూలంగా కోల్పోతున్నట్టు తేలింది. ఈ పదిహేను నిముషాల లోను వ్యాపారప్రకటన చిత్రాలను ప్రదర్శించుకునే పక్షంలో వార్తావత్రికలవలెగానే సినిమా ప్రదర్శకులు కూడా, తమ ఆదాయాన్ని వృద్ధిచేసుకోటానికి వీలుంటుంది. పోనీ, ప్రభుత్వంవారు సరఫరాచేసే ప్రచారక చిత్రాలైనా వుచితంగా సరఫరా చేస్తే అది కొంత మేలే కాని, అందుకు కూడా ప్రభుత్వంవారు సమ్మతించలేదు. ఇతరత్రా సినిమా యజమానులకు రాగల రాబడి యావత్తూ పోగొట్టుకోటానికి సిద్ధపడినప్పటికి కూడా, ఈ ప్రచారక చిత్రాలను వుచితంగా సినిమా ప్రదర్శకులకు సరఫరా చెయ్యడం ప్రభుత్వంవారి కనీసధర్మం. పైగా ప్రభుత్వంవారు సినిమాలవారిపైన బలవంతంగా విధిస్తూవున్న ఈ ప్రచారక చిత్రాలలో ప్రేక్షకులను రంజింపజేసే విశిష్టత ఏ మాత్రం వుండటంలేదు ప్రచారం ఎప్పుడూ కళతో కూడుకొన్నప్పుడుగాని ప్రజలనాకట్టలేదు. ప్రభుత్వంవారి ప్రచారక చిత్రాల్లో కళాప్రావీణ్యంగానీ, శిల్ప నైపుణ్యంగాని మచ్చుకైనా కనిపించదు. ఇలాంటి చిత్రాలను ప్రదర్శించి ప్రజలలో యుద్ధప్రయత్నాలపట్ల ఉత్సాహం జనింపజేయడం అసంభవమైన కార్యం. అందుచేత, ప్రభుత్వంవారు ఈ ప్రచారక చిత్రాలను కళాన్వితంగా తయారుచేయించాలి. వాటిని వుచితంగా సినిమాలకు సరఫరా చేయాలి. అందుకు అంగీకరించనివక్షంలో ప్రతి థియేటరులోనూ విధిగా ఈ చిత్రాలను ప్రదర్శించవలెననే ఉత్తరువును రద్దుచేయడం వుత్తమం. బాగుగాని లోగుగాని తామిచ్చిన చిత్రాలను, తాము విధించిన వెలకుకొని, ప్రతియొక్కటీ ప్రదర్శించితీరవలె ననడంలో న్యాయంగాని, సబబుగాని లేదు.

రాజప్రతినిధి క్షామ నివారణ నిధి

ఆంగ్లప్రజలకు సర రంగనాథన్‌గారి విజ్ఞప్తి

లండన, అక్టోబరు 31:—

వాపెలు ప్రభువు క్షామనివారణ నిధికై ద్రవ్యమొసంగవలసినదని ఇండియా హైకమిషనరగు సర్ సామ్యుల్ రంగనాథన్‌గారు ఇటి రాత్రి బ్రాడ్‌కాస్టు ఉపన్యాసమునావించిరి. బ్రిటిషు ప్రజలను, సామ్రాజ్యమునందలి యితరదేశ ప్రజలను భారతదేశమునకు ఆహారపదార్థములు పంపవలసిందిగా ఆతురతతో నున్నారు గాని రవాణాకు తగినన్ని నావలు లేవనియు, పిలైనన్ని నావలను ఈ పనికి వినియోగింప బ్రిటిషు ప్రభుత్వమువారు సర్వప్రయత్నములు చేయుచున్నారనియు ఇదివరకే చాలాధాన్యము భారతదేశము చేరెననియు ఆయన చెప్పెను. క్షామపీడితులకు అన్నమిడుటకై బెంగాలు ప్రభుత్వమువారు గావించుచున్న ప్రయత్నములను వివరించి, ఈ ప్రయత్నములకు తోడ్పడుటకును, ముందు అన్నవస్త్రములు లేనివారికి సహాయము చేయుటకును రాజప్రతినిధి నిధికి ద్రవ్యమొసంగవలెనని ఆయనకోరెను. ఆసుపత్రులలో చికిత్సనొందుచున్న క్షుధార్తులకు పుష్టినొసంగుటకుగాను 'విటమిన్' కాపుసల్సును విమానముద్వారా భారతదేశము పంపుచేర్పాట్లు జరుగునని రంగనాథన్‌గారు ఆశించిరి.

గుంటూరు సరిహద్దువద్ద పోరాటం

ఇండో-చైనావై అమెరికను విమానదాడి

చుంకింగు, అక్టోబరు 31:—

చైనా - బర్మా సరిహద్దులవద్ద చైనాలో చేరిన యూనాను పరగణాలో సాల్వీన నదికి పడమరగా నున్న జపానుసైనికస్థావరములమీద చైనాసైనికులు శుక్రవారంనాడు ఫిరంగులను కాల్చిరి. జపాను సైన్యమునకు చాలా నష్టము కలిగెను. బుధవారంనాడు కుంగ్ కౌపోటుపద్ద పోరాటం జరిగెను. ఆ పోరాటంలో జపానుసేనకు చాలా నష్టం కలిగెను.

హూపే పరగణాలో

నిన్న హూపేపరగణాలో జపానుసేన యొకటి చైనాసేనల మకాములమీద కదండెత్తివచ్చెను. పెక్కు గంటలకాలము యుద్ధము జరిగిన పిమ్మట జపానుసేన వెనకకు తరిమివేయబడెను. ఇచాంగు నుండి జపానుసేనలు వచ్చి యాంగ్సీనదికి ఆవలి వైపున ఉన్న చైనాసేనపై బడెను.

చికియాంగు పరగణాలో

చికియాంగ్ పరగణాలోని పశ్చిమ భాగంలో సియావోఫెంగు అను ప్రాంతమును చైనా సేనలు ఆక్రమించెను. ఉత్తరంగా పారిపోవుచున్న జపానుసేనను ఇంకా చైనాసేన వెంటాడి తరుముచునే యున్నది.

ఇండోచైనావై అమెరికను విమానదాడి

జపాను ఆక్రమణలోనున్న ఇండోచైనాలోని హైఫాంగుమీద శుక్రవారంనాడు అమెరికను విమానాలు బాంబులు వేసెను. అచట జింకు (తుత్తునాగం) పోగుపోయు ఫ్యాక్టరీలుకలవు. ఆ తుత్తునాగ ఫ్యాక్టరీలో యంత్రాలు తుత్తునియలైనవి ఆ ఫ్యాక్టరీ పనిచేయుటలేదు. హైఫాంగుపట్టణంలోని విమానాశ్రయంమీదను అచటి ఓడరేవుమీదను బాంబులుపడెను. కుయికియాంగు వద్ద యాంగ్సీనదిలోవున్న జపాను స్టీమరుమీదకూడా అమెరికను విమానాలు బాంబులు వేసెను. కుయికియాంగులోని విమానాశ్రయంమీదను అచటి గిడ్డంగులమీదను, రైలుబండ్లమీదను బాంబులు వేసెను.

చైనాలోని క్వాంగుచోవాను వద్దనున్న జపానుసేనలమీదను చైనా మధ్యప్రాంతములలోని కొన్ని ప్రదేశాలమీదను అమెరికను విమానాలు బాంబులు వేసెను.

రెండు జపాను స్టీమరుల నష్టం

లండను, అక్టోబరు 29:—

గత బుధవారంనాడు చైనా తూర్పు సముద్రంలో మిత్రమండలి జలాంతర్గాములు రెండు జపాను స్టీమరులపైటార్పెడోలను ప్రయోగించెను. (1) నిప్పాను యూసెన్ కైషా కంపెనీవారి కామోమారూ అను స్టీమరు. ఇది 7,955 టన్నుల బరువు. దీనికి కొంత నష్టం కలిగెను. (2) పూజీమారూ అను స్టీమరు మునిగిపోయెను. ఆ నావలోని నావికులు 10 మంది గాయపడిరి, లేదా మరణించిరి. సుమారు 20 మంది కన్పించటలేదు. మిగిలిన నావికులందరూ క్షేమంగా ఉన్నారు. అని జపానువార్తా సంఘం నేడు శుక్రవారం ప్రకటించెను.

ఇటాలియనుల వ్రవాసం

చుంకింగు, అక్టోబరు 30:—

హోనానులోని చికియాంగుపట్టణంలోనే తదితర పట్టణములోను ఉన్న ఇటాలియను కాథలిక్కు క్రైస్తవమత యాజకులను జపానువారు పట్టుకొని కాయిఫెంగులోని నిర్బంధప్రవాసంలో ఉంచుచున్నారు. మిత్రమండలికి ఇటలీ లొంగిపోయినది గనుక ఇటాలియనులను జపానువారు ఆరీతిగా నిర్బంధితులనుగా చేయుచున్నారు.

హూపేలోని తూర్పుభాగంలో ఉన్న ఇటాలియను క్రైస్తవ యాజకులను హోవాంగుకౌంగులో నిర్బంధప్రవాసమందు ఉంచిరి. జపానువారి ఆక్రమణలో నున్న కాథలిక్కు క్రైస్తవాలయములకు చెందిన ఆస్తిని యావత్తు జపాను అధికారులు వశపరచుకొని సర్కారు దఖలుచేసిరి.

అమెరికా బొగ్గు పనివారి సమ్మె

వాషింగటను, అక్టోబరు 31:—

అమెరికా బొగ్గుపనివారి తగాదా విషయమున శాస్త్రీయ సమాధానము కుదిరిన కాలపరిమితి యీ వారాంతరాత్రితో ముగియనుండుటవల్ల పని చాలించే బొగ్గు పనివారిసంఖ్య యీ నాటితో అతి ఎక్కువై సర్వత్ర సమ్మె మొదలగునని నెంచబడుచున్నది. ఇప్పటికే సుమారు 168000 మంది బొగ్గు పనివారు పని మానియున్నారు. పని వారు ప్రభుత్వ షరతులను ఒప్పుకొనుటలో లేక వాటిని తృణీకరించి దండనలకు సిద్ధమగుటో రేపు నిర్ణయించుకోవలసి యున్నది.

ట్రిగ్నో నదివద్ద తీవ్రపోరాటం

25 వేల క్రొత్త జర్మనుసేన పంపబడెను

లండను, అక్టోబరు 31:—

ఆల్జీర్సు రేడియో యిట్లు ప్రకటించెను:- వర్షం అమితంగా కురియుచున్నది. అయినప్పటికి బ్రిటిషు అష్టమసైన్యమున్నూ అమెరికను పంచమసైన్యమున్నూ చాలా ముందుకు పోగల్గెను.

ఇసెల్నియానుంచి పోయే రెండురస్తాల కూడలికి బ్రిటిషుసైన్యం 10 మైళ్లదూరంలో ఉన్నది. పెద్ద జర్మనుసేన యొకటి బ్రిటిషు అష్టమ సైన్యమును ఎదిరించి డీకొనుటకు సిద్ధంగా ఉంది ట్రిగ్నోనదిమీదుగా మరొకచోట అష్టమ సైన్యం దాటినది. అందువల్ల ఇసెల్నియా నుంచి వాస్టోటుపోయే రస్తాకు 6 మైళ్ల దూరంలో ఇప్పుడు బ్రిటిషు అష్టమసైన్యం చేరింది.

అటు ఇటలీవద్దనుకోస్తాలోని వెనాఫ్రోవద్దకు పోయే రస్తాకు 2 మైళ్లలో అమెరికను పంచమసైన్యం చేరింది. కనుక అమెరికను పంచమసైన్యంకూడా మాసిలోపర్వతములవద్ద కొంత ముందంజవేసి కొన్ని ప్రదేశములను ఆక్రమించెను.

ఇటలీ తూర్పుతీరమీద సాన్‌సాల్వో అను ప్రదేశం జర్మనులు బాగా కట్టుదిట్టం చేసికొన్న దుర్గమస్థానం. దాని మీద బ్రిటిషు అష్టమసైన్యం దండెత్తుటకు తయారగుచున్నది.

ట్రిగ్నో నదీతీర యుద్ధము

ట్రిగ్నోనదీతీరయుద్ధరంగము వద్ద జర్మనుసేన బలవత్తరమగుచున్నది. ఉత్తర ఇటలీనుండి సుమారు 25 వేల జర్మనుసేనను ట్రిగ్నోనదీరంగమునకు రామెలు సేనాని పంపించెను.

ఆక్రమించిన ప్రదేశములు

బ్రిటిషు అష్టమసైన్యం యీ క్రింది పూళ్లను ఆక్రమించెను. (1) సాన్ ఎలీనా, (2) పాన్‌మాసిమో, కనుక రొక్కాపినియావద్దనుంచి జర్మనుసేన రూపుమాపబడెను.

అమెరికను పంచమసైన్యం (1) వాల్టర్నో నదికి ఉత్తరంగా ఉన్న అలీయానో అను పట్టణమును ఆక్రమించెను. ఇది రావెన్నాకు నియాకు వాయవ్యంగా 2 మైళ్లలో ఉన్నది.

(2) కోటిలెలో అను పట్టణం ఫ్రాంకోలిసీకి నైరృతిగాఉంది. దానిని కూడా అమెరికను సైన్యం ఆక్రమించెను.

నేపిల్సురేవులో జర్మను జలాంతర్గాములు

అక్టోబరు 25 తేదీ రాత్రి జర్మను జలాంతర్గాములు కొన్ని నేపిల్సురేవులోనికి వచ్చెను. కాని అవి వెంటనే తరిమివేయబడెను.

అక్టోబరు 26-వ తేదిరాత్రి బాస్టియా రేవులో కన్పించిన జర్మను జలాంతర్గాములను అమెరికను నౌకాదళము తరిమివేసెను

అమెరికనునావల ఫిరంగికాల్పులు

అమెరికనుయుద్ధనావలు గెయిటా సింగు శాఖకు ఉత్తరభాగములోను, స్కాపూరీ వద్ద రైల్వేమార్గంమీదను ఫిరంగులను కాల్చెను.

విమానదాడులు

రోమునకు 70 మైళ్లు ఉత్తరంగా ఉన్న పెరుగియామీద మిత్రవిమానాలు బాంబులు వేసెను.

సావోనాలోని ఉక్కు ఫ్యాక్టరీలమీద కూడ బాంబులు వేసెను, స్పోలెటోను వద్దనున్న రైలుమార్గముమీద బాంబులు వేసెను. ఇటలీ తూర్పుకోస్తాలోని శత్రు నౌకాదళంమీదకూడ విమానదాడి జరిపెను. ఈ విమానదాడుల్లో శత్రువిమానాలు ఎదిరించలేదు. 8 మిత్రవిమానాలు కన్పించుటలేదు.

మిత్రమండలికి ఇటాలియనుసేన సహాయం

మార్షలు బడాగ్లియో యుద్ధరంగ వార్తా విలేఖరులకు యిట్లు చెప్పెను:—

ఇటాలియను సైనికులు గల మోటారు పటాల మొకటి యుద్ధమునకు ఆయత్తపై యున్నది. ఈ మోటారుపటాలమునకు మిత్రమండలికూడా ఆయుధసామగ్రి సప్లయి చేసినది. నేను నేపిల్సునగరమునకుపోవుటలో కొంత ప్రయోజనంకలదు. అచటనున్న ఇటాలియనులలో 5 ప్రముఖమైన పార్టీలు కలవు. ఆ పార్టీనాయకులతో నేను మాట్లాడదలంచితిని (1) సీనియరు బెనెడెట్టోక్రోసి (లిబరలుపార్టీ నాయకుడు) ఇతడు బ్రిటిష్ వారిచే గతమాసం రక్షింపబడెను. (2) సీనియరు రోక్డిరు రోడినోగారు తదితరులుకలరు. ఇటలీరాజు తన రాజ్యాధిపత్యమును త్యజించును అనే విషయమై బడాగ్లియోగారు జవాబుచెప్పలేరు. ఇటలీనుంచి జర్మనులను పారదోలుటయే నా ప్రస్తుత సంకల్పమని చెప్పిరి. రాజుగారి రాజ్యపరిత్యాగంగాని రీజెంటువ్రేపాటు చేయుటగాని వివాదాంశమైయున్నది. అందువల్ల ఇటాలియను ప్రజలలో భిన్నాభిప్రాయాలు వివాదాలు కలుగగలవు. ఈసమయంలో ఇటలీ ప్రజలలో చీలికలు ఏర్పడరాదు. ప్రజల ఆయికమత్యం యిప్పుడు చాలా అవసరం అని బడాగ్లియోగారు చెప్పిరి.

కవుంటుస్పోర్జాగారు బడాగ్లియో మంత్రివర్గములో చేరుటకు అభ్యంతరములేదని అమెరికను విలేఖరులతో చెప్పిరి. కొలదికాలం క్రిందట జర్మను పక్షం చేరవలెనని ఇటలీ ప్రజలను హెచ్చరిస్తూ ప్రభుత్వ ప్రకటనలను జారీ చేసిన ప్రముఖులే నేడు జర్మనీని ఎదిరించి పోరాడవల్సినదని హెచ్చరిస్తూ ప్రకటనలు జారీచేయడం భావ్యంకాదని కవుంటు స్పోర్జాగారు చెప్పిరి.

జిరోనేనాని ఇటలీ వర్తనం

స్వతంత్ర ఫ్రెంచిసేనలకు సేనాధిపతియగు జనరలు హెన్రీజిరోగారు ఇటీవల ఇటాలియను యుద్ధరంగములను సందర్శించి అచటి అమెరికను సేనానితోను ఇతర మిత్రసేనల అధిపతులతోను కలిసికొని మాట్లాడిరి. వారికి హృదయపూర్వకమైన స్వాగత మొసంగబడెను.

బెంగాలుక్షామం: బ్రిటిష్ పాలనకు పెద్దకళంకం

కాలహరణం లేకుండ నివారణకార్యాలు జరుపాలి

బ్రిటిష్ ప్రభుత్వానికి జిన్నా హెచ్చరిక

బొంబయి, అక్టోబరు 31:—

బంగళాదేశాన్ని గూర్చి జిన్నాగారిక్రింది అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. "బెంగాల్‌లో చాలా క్షోభగావుంది. రోజురోజుకు చావులసంఖ్య దారుణంగా కనిపిస్తోంది. ఈ సందర్భంలో నిజంగా దీనికి బాధ్యులెవరూ అనే విషయం చెప్పటానికి నా కిష్టంలేదు ప్రస్తుత మంత్రివర్గం ఎన్నో హద్దులకు లోబడి పనిచేస్తోంది. పైగా బెంగాలులో క్షామం బాగా పైకొన్న తరువాతనే ప్రస్తుత మంత్రివర్గం అధికారంలోకి వచ్చింది. అందువల్ల ప్రస్తుత మంత్రివర్గం పై బాధ్యత అంటగట్టటం కూడదు. వాళ్లు శక్తివంచన లేకుండా తోడ్పడుతున్నారని విశ్వసిస్తున్నాను.

అయినా వేలకొలది జనం చనిపోతున్నారు. భారత ప్రభుత్వం సర్వవిధాల క్షామనివారణకు తోడ్పడేట్లు సర్వయత్నాలు వేవెల్ ప్రభువు చేయాలని నేను విన్నవిస్తున్నాను. అల్లా రేపు కామన్సుసభలో బ్రిటిషుప్రభుత్వవైఖరీ ఏమో స్పష్టంగా చర్చిల్ నిర్వచించాలనీ బెంగాల్ క్షుధార్తులసహాయానికీ క్షామనివారణకు చేతనైనంతా చేస్తామనీ వాగ్దానంచేయాలనీ ముందు ఇల్లాంటివి రాకుండా చూడాలనీ కోరుతున్నాను. దీనికి కారకులైనా బ్రిటిషుపరిపాలన కిది పెద్ద కళంకం. దిన్నిపోగొట్టుకోవటానికి ఆలస్యం లేకుండా ప్రయత్నించాలి.

భారతదేశ ఆర్థికాభివృద్ధి

ఆంగ్లస్త్రీ ఆర్థికశాస్త్రవేత్త సూచనలు

లండను, నవంబరు 1:—

స్త్రీయగు, ఆర్థికశాస్త్రవేత్తయగు వేరా ఆనస్టే భారతదేశక్షామము విషయమై న్యూస్ క్రానికిల్ పత్రికలో నొకవ్యాసమ వ్రాయుచు నీ క్రింది భావములు వెలిబుచ్చుచున్నది.

చాలా కాలమునుండి భారతదేశములో జనాభా విశేషముగానున్నది. ప్రస్తుత శాస్త్ర పరిజ్ఞానంతోను, ప్రస్తుత పద్ధతులతోను యింతకంటె తక్కువజనము ఎక్కువ ఉత్పత్తి చేయవీలుసును. దేశమునందలి వుత్పత్తి దేశమునందు పెరుగుచున్న జనమునకు కావలసిన దానికంటె యెక్కువగా నుండు టవసరము. ఇట్లయినచో జనుల జీవిత ప్రమాణము హెచ్చును. ప్రజల ఆర్థిక జీవనమును పునర్నిర్మించుట వల్లనే ఈ పని సాధ్యమగును, అనగా. ప్రజలకు యెక్కువ ఉత్పత్తి చేయుటకు కావలసిన శాస్త్రజ్ఞానము, యంత్రసామగ్రి భారతీయులకు ఉండునట్లు చూడవలెను భారతీయులకు తగిన శిక్షణ నివ్వవలెను. తరువాత సాంఘిక ప్రతిష్ఠాపనలను సంస్కరింపవలెను. అనగా భూమిపన్ను పద్ధతులు, మున్నగువానిని సంస్కరింపవలెను. యుద్ధానంతరము ఈ పనిని లండనులో పెరుగుచున్న స్టర్లింగు నిలువల మూలకముగాను, ఋణముల మూలకముగాను నిర్వర్తింపవచ్చును.

చిట్టగాంగులో దీపాలవిధినిషేధాలు

చిట్టగాంగు, అక్టోబరు 31:—

ప్రస్తుత పరిస్థితులనుబట్టి చిట్టగాంగుపట్టణంలో దీపాలను వెలిగించువిషయములో కర్ఫ్యూ చేసి నిబంధనలను చాలా కట్టుదిట్టంగా అమలుపరచుచున్నారు. ఈ ఆర్డరును ఇప్పటికంటె కొద్దిగా అధికారులు సడలించిరి. ఇకముందునుండియు దీపాలకు సంబంధించిన విధి నిషేధములను ప్రజలు చాలా కట్టుదిట్టముగా అనుసరించవలెనని ఏ. ఆర్. పి. అధికారులు హెచ్చరికలు చేసిరి.

యను ప్రజలలో భిన్నాభిప్రాయాలు వివాదాలు కలుగగలవు. ఈసమయంలో ఇటలీ ప్రజలలో చీలికలు ఏర్పడరాదు. ప్రజల ఆయికమత్యం యిప్పుడు చాలా అవసరం అని బడాగ్లియోగారు చెప్పిరి.

కవుంటుస్పోర్జాగారు బడాగ్లియో మంత్రివర్గములో చేరుటకు అభ్యంతరములేదని అమెరికను విలేఖరులతో చెప్పిరి. కొలదికాలం క్రిందట జర్మను పక్షం చేరవలెనని ఇటలీ ప్రజలను హెచ్చరిస్తూ ప్రభుత్వ ప్రకటనలను జారీ చేసిన ప్రముఖులే నేడు జర్మనీని ఎదిరించి పోరాడవల్సినదని హెచ్చరిస్తూ ప్రకటనలు జారీచేయడం భావ్యంకాదని కవుంటు స్పోర్జాగారు చెప్పిరి.

జిరోనేనాని ఇటలీ వర్తనం

స్వతంత్ర ఫ్రెంచిసేనలకు సేనాధిపతియగు జనరలు హెన్రీజిరోగారు ఇటీవల ఇటాలియను యుద్ధరంగములను సందర్శించి అచటి అమెరికను సేనానితోను ఇతర మిత్రసేనల అధిపతులతోను కలిసికొని మాట్లాడిరి. వారికి హృదయపూర్వకమైన స్వాగత మొసంగబడెను.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, నవంబరు 1:—

గుంటూరు మునిసిపాలిటీ వారి విరాళం	రు. 250-0-0
తిరుచినాపల్లి (గోల్డను రాకు) నందలి దక్షిణ ఇండియా రైల్వే కంపెనీ క్షామనివారణసంఘంవారి వసూళ్లు	రు. 250-0-0
రాజా ఎం. భుజంగరావుబహదరువారు ఏలూరు	రు. 100-0-0
యస్. కె. మోహనుగారు ఇండియను ఏజన్సీస్, బలార్షా (మధ్యపరగణాలు)	రు. 58-0-0
చివుకుల అప్పయ్యశాస్త్రిగారు సికింద్రాబాదు	రు. 50-0-0
అప్పనపల్లి గ్రామం వసూళ్లు దంతులూరి వెంకట నరహరి లక్ష్మీ నరసింహరాజుగారి ద్వారా	రు. 50-8-0
కృష్ణాజిల్లా కౌనుమోలు లోని చిత్తరంజను హిందీ పాఠశాల విద్యార్థులు	రు. 6-2-0
వైజాగ్ జిల్లా సీగడం గ్రామ బోర్డు స్కూలు విద్యార్థి సంఘం కార్యదర్శి	రు. 1-0-0
లోగడ వసూలైన మొత్తం	రు. 20,856-0-9
వెరశి	రు. 21,621-10-9

[మావద్ద నిలవయున్న మొత్తంనుండి నేటి దినం ఆంధ్ర మహాసభ కోశాధికారికి రూ 20569-8-9 పంపివేయబడినది.]

భారతదేశ విభజన

4 ప్రాంతాలుగ చేయవచ్చునని సర్ గ్రిగ్సు సూచన

లండను, అక్టోబరు 31:—

ఆర్. సి. కపాలాండ్సుగారు వ్రాసిన భారతదేశ భవిష్యత్తు అనుగ్రంథమును సండే టైమ్సుపత్రికలో విమర్శించుచు యుద్ధకార్యాలయ మాజీకార్యదర్శి సర్ జేమ్సు గ్రిగ్సుగారొక క్రొత్త రాజ్యాంగసూచనను చర్చించుచున్నారు. అది యేదన: భారతదేశము నందలి రాష్ట్రములను సంస్థానములను నాల్గు ప్రాంతములుగా విభజింపవచ్చును. అవి యేవన (1) సింధు ప్రాంతము (2) గంగా ప్రాంతము (3) డెల్టాప్రాంతము (4) దక్కను ప్రాంతము. ఈనాల్గు ప్రాంతములకు కలిపి అఖిల భారత కౌన్సిలు, ఒక కార్యనిర్వాహక సంఘవలెను. దేశరక్షణ, విదేశాంగ విధానము, నోట్ల చెలామణి, సుంకములు ఈకార్యవర్గముయొక్క అధికారము క్రిందనుండవలెను. కట్టమ్సు శాఖ ఆదాయము మూలకముగా వారిపనులు నిర్వర్తింపవలెను."

ఈసూచనపై గ్రిగ్సుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఈ పద్ధతివల్ల మూడు లాభములు కలవని చెప్పుచున్నారు. అవియేవన (1) అత్యవసరముగా కావలసిన అధికారములు కల ఒక కేంద్రప్రభుత్వ ముండుటచేత భారతదేశ ఐక్యత చెడకుండనుండును. మహమ్మదీయులెన్నటికిని అంగీకరింపని హిందూ నిరంకుశత్వము లేకుండబోవును.

(2) ఈ నాల్గుప్రాంతములలో ఇండస్ డెల్టా ప్రాంతములయందు మహమ్మదీయులు విస్తారముగానుందురు. తక్కిన రెండు ప్రాంతములలో హిందువు లెక్కువగానుందురు. ఇప్పుడు మహమ్మదీయులు కోరుచున్న కోర్కె ననుసరించియే ఈ ప్రాంతము విభజింపబడును. ఈ పద్ధతిలో హిందువులకును మహమ్మదీయులకును సమత్వమేర్పడును.

(3) ప్రకృతి సిద్ధమగు పద్ధతుల ద్వారా అన్ని రాష్ట్రములు ఆర్థికముగా అభివృద్ధి పొందుటకు అవకాశముండును.

రాజకీయ ఐక్యతకు నూటింటు ప్రక్షేపణాత్మకమగు నుయేవో ఆక్షేపణలుండవచ్చును. ఈ కారణముచేత ఈ భావమును శీఘ్రముగా త్రోసి రాజు చేయవలసిన పని లేదు. క్రొత్తభ

ఈ అద్భుతమైన ద్రవఔషధాన్ని మీ

చర్మ

వ్యాధులకు వాడి చూడండి

మీ కెమిస్టులవద్దను బజారులోను దొరుకును.

D.D.D. PRESCRIPTION

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీమరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.



నియో-వరోల్

శరీరాన్ని, వేళ్లను బలపరచును. ఆకలి హెచ్చించి తేకాక వృద్ధిపరచును. శరీరంలో బలమిస్తుంది, ఖనిజాలాటను పూర్తిచేయు టానిక్కు. బలహీనాన్ని త్వరలో అంతమొందించి, రోగికి మార్పుకనంగా, వెంటనే, మార్పును కలుగజేసి, దైర్యాన్ని చేకూర్చును. (1)

RAYMANN LABORATORIES,
Post Box No. 12210,
Calcutta.

సోల్‌డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీరావినూతల ఆంజనేయులు

నవంబరు 1-తేదీమొదలు 7-తేదీవఱకు

[లగ్నభేదములను బట్టలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారవచును గాన పరమ ప్రమాణములుగ నెంచరాదు.]

గ్రహస్థితి

రవి బుధులు (తుల) చంద్రుడు (వృ. శ, మ. కుం॥లు) కుజుడు (వృషభం) గురుడు (8 నుండి కన్య) గురువు (సింహం) శని (మిథునం) 1 కుజచంద్ర 2 శని, చంద్ర (అభిముఖం).

ధరలు

(గ్రహబల వీక్షణముల ననుసరించి వ్రాయబడినవి. అనుసరణీయములుకావు.)

పట్టు, ప్రత్తి, (నూలు)

పట్టునిలచియుండును. ప్రత్తి అస్థిరముగ యుండును. నూలువస్త్రముల ధరలు 8 నుండి కొంత మార్పుపొందును. సన్ననూలువస్త్రములు కొంత చవుకయగును.

బంగారు - వెండి

చలామణి కొంత అస్థిరముగా యుండును.

వాటాలు

చలామణి ప్రోత్సాహకరముకాదు.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్లుధాన్యములు (వరి మొ) స్వల్ప వ్యత్యాసముతో నిలచియుండును. పులుపు పదార్థములు కొంచెము హెచ్చును. తైల ధాన్యములు ప్రోత్సాహకరముకాదు. నెయ్యి కొంచెము ధర తగ్గును.

శుభముహూర్తములు

తే 4 ది గురువారం. పశ్చిమం ప్రయాణానికి, నూతన గృహప్రవేశమునకు వస్త్ర విక్రయమునకూ అనుకూలము.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో మీ వృత్తివ్యాపారాలు, స్పెక్యులేషన్ ఎంత తీక్ష్ణంగా జరుపుకుంటే అంత మేలు. ఇతరుల సలహాను ఏమాత్రం పాటించకుంటే నుంచిది. ప్రయాణం సాగదు. అధికంగా సర్దుబాటు కలగుతుంది. మీరు దాచిన క్షారం బయట పడడంవల్ల కొంత మనస్సు కష్టం కలుగుతుంది. అయినవారు నిష్ఠూరంగా అడుగుతారు.

వారాంతంలో శుభవర్తమానం వస్తుంది. నూతన ప్రయత్నం చేయండి.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తి వ్యాపారాల్లో ముఖ్య పరిష్కారాల్లో ఏమాత్రం కూడా ఆలస్యం పనికిరాదు. 'జయం' నిశ్చయం అని శాస్త్రేనే తప్ప వ్యాపార వ్యవహారాలు మునుకుంటే మంచిది. మనస్సు స్థిమితంగా యుండదు. ప్రయాణం 1 తేది లాభకరం. మట్టాలతో శుభకార్య ప్రస్తావనకానీ, లేక ప్రవేశం గాని కలుగుతుంది. 1, 5 యత్నకార్య విజయం. నూతనయత్నంవల్ల లాభం.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో ముఖ్యకార్యక్రమం అంతా 3 తేదిలోగానే ముగించుకోవడం మంచిది. వ్యాపారంలో భారీగా ఏమీ చేయవద్దు. ఆర్థికస్థితి ఉత్తరోత్తరా తీవ్రంగా యుండే సూచనలున్నై. ప్రయాణం 2, 3, లాభకరం. 4, 5 ల్లో ఆరోగ్యం. 6, 7 తేదీల్లో మనస్థితి పరిగాయుండకపోవడం కలుగుతుంది. నూతనయత్నం ప్రస్తుతం ఆపండి.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో మీ ఆర్థిక ఆరోగ్యపరిస్థితులు ఎక్కువ ప్రోత్సాహకరంగా యుంటవి. ఉద్యోగంలో అభివృద్ధి, సమాజంలో ఖ్యాతి పొందకలుగుతారు. తాత్కాలికంగా శని కొంత ఆటంకాలు కలిగించినా చివరకు జయంమీదే. ప్రయాణం 5 వరకు చేయండి. 3, 4 శుభవర్తమానం వస్తుంది. వారాంతంలో స్వల్ప అనారోగ్యం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో ముఖ్యంగా 3 నుండి మీస్థితి ఉత్తమంగా యుంటుంది. ఆరోగ్యవృద్ధి, పరిష్కారాల్లో విజయం, ఉద్యోగ వృత్తుల్లో ఉత్సాహం, సమాజంలో సన్మానం కలుగుతుంది. ప్రయాణం వారాంతంలో లాభకరం. మిత్రులనూ, ఇరుగుపొరుగునూ కొంత గమనించియుండండి. ఆదివారితో తగాదాలు కలుగుతవి. 5, శుభవార్త.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో 3 నుండి (శుక్రచలనం తర్వాత) గురువు అంతమంచివాడు కాడు. ఉభయకేంద్రాధిపత్యంవల్ల ఆరోగ్యపరంగా గాని, ఆర్థికస్థితిలో గాని, ఎక్కువమార్పులు కలిగిస్తాడు. ఉత్తరోత్తరా కొంత కాలం పరిశీలన జాగ్రత్త వహించియుండడం అవసరం. ప్రస్తుతం ప్రయాణం ఆపుతుంది. వృత్తి వ్యాపారాలూ, ఉద్యోగం సామాన్యంగా యుంటవి. 2, 3, 7 యాదివత్తు శుభవార్త, సంతోషకారణం.

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

పంచమాధిపతి భాగ్యంలో, భాగ్యాధిపతి లగ్నంలో, ఈ గ్రహసంబంధమే మీ యత్నాల్లో సర్వవిఘ్న వినాశంచేసి జయం కగిలిస్తుంది. మీ అభిప్రాయాలను కార్యక్రమంలో యుంచడానికి ఇది మంచి సమయం. అవకాశం పోగొట్టుకోవద్దు. ప్రయాణం విలంబిస్తుంది. ఆర్థిక వృద్ధి సమాజకార్యాల్లో శ్రద్ధా, కలుగుతవి. ఈవారం నూతనయత్నం 2, 3 తేదీల్లో తప్పవద్దు.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో ఉద్యోగం, వృత్తివ్యాపారాలు, వ్యవహారాలూ, ప్రోత్సాహకరంగా యుండవు. అనేక సందేహాలకు అవకాశం యుంటుంది. ఓర్పుతో పట్టుదలకలిగి యుండే సేనేకాని ముఖ్య కార్యక్రమం నెరవేరగలిగింది నాకర్లను గమనించియుండండి. ప్రయాణం 2 తర్వాతవద్దు. 4, 5 ల్లో తప్ప ఆరోగ్యం కూడా అంత బాగా యుండదు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం.)

ఈ వారంలో 2, 3, 6, 7 తేదీల్లో ముఖ్య కార్యక్రమం ముగించుకోడానికీ, నూతన యత్నానికీ, అనుకూలంగా యుంటుంది. ప్రయాణం 4 నుండి ఆపుకుంటే మంచిది. శుభకార్యం నెరవేరుతుంది. నడువు, ఆముష్మికవిచారం సూచనవి. కళాకౌశల్యం, నాట్యం లాభకరంగా యుంటవి. విలాసాలకు డబ్బు వెచ్చిస్తారు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

ప్రస్తుతం మీ ఆర్థికకోణం బలం గాయుండి ఆర్థికవృద్ధికి కొంతకాలం తీవ్రప్రయత్నాలు సాగించడంవల్ల వృథాపోరు. ప్రయత్నించండి.

ఈ వారంలో భాగ్యాధిపతి రాజ్యంలో రాజ్యాధిపతి భాగ్యంలో కొంతకాలంలో లాభం కలిగిస్తారు. కోర్టువ్యవహారాలూ వడ్డీపరిష్కారాలూ లాభకరంగా యుంటవి. ప్రయాణం 5, 6 తేదీల్లో లాభకరం. ఆరోగ్యంగా యుంటుంది. 1, 5, 6 యత్నలాభం సౌఖ్యం.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వభాద్ర 1, 2, 3 పాదాలు)

లగ్నాధిపతి పంచమంలో పంచమాధిపతి భాగ్యంలోయున్నా, శని, కుజ రాహు మర్యత్థుడవడంవల్ల ఫలితం స్వల్పంగానే యుంటుంది. ధనాధిపతి సప్తమంలో ఆర్థికచిక్కులు తగ్గిస్తాడు. అయినా కొంత జాగ్రత్తతోనే కొంతకాలందాకా యుండడం అవసరం. ప్రస్తుతం ప్రయాణం వారాంతములో లాభకరం. భార్యకు ఆరోగ్యం కొంత తగ్గుతుంది. నూతనయత్నం, స్పెక్యులేషన్ 5-6 తప్ప లాభకరం.

మీనం

(పూర్వభాద్ర 4 పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

ఈవారంలో ఫలితం మీ జన్మచక్రంలో గ్రహబలాన్ననుసరించి యుంటుంది. కుజుడు మాత్రం ఏపనీ సాధించలేడు. ప్రయాణం, నూతనయత్నం తలపెట్టవద్దు. కోర్టువ్యవహారాలూ, ముఖ్యపరిష్కారాలూ పైవారాలయ మార్చుకుంటేనే మేలు. ఇరుగుపొరుగుతో అయినవారితో అభిప్రాయభేదాలు కలుగుతవి. మిత్రులుమాత్రం సకాలంలో సలహా, సహాయం కలిగిస్తారు.

గుంటూరు మతగురువు ముని సిపాలిటీ అఖండ సన్మానము

(మా విశేషరులవద్దనుండి)

గుంటూరు, అక్టోబరు 30:—

నిన్న సాయంకాలము గుంటూరు పురపాలకసంఘమువారు ఘనతచెందిన రెవరెండు పి. కిరికెల్సు, (అపోస్టోలిక్ ఇన్‌స్టాలిస్ప్రతినిధి) బెంగుళూరు, నెల్లూరు, మైలాపూరు, చెజవాడ, మైసూరు, కోయంబుత్తూరు, విశాఖపట్టణము, బిషపులకు, రైటు రెవరెండు డబుల్ మెస్ గారికి (జబ్బలపూరు) స్వాగత మొసగిరి.

ఈసందర్భములో "క్రొత్త గుంటూరు బిషపుగా" పట్టాభిషేక మొందిన రైటు రెవరెండు యిగ్ నేమసుగారికి స్వాగతమివ్వబడెను.

శ్రీ రా॥ బి॥ తెల్లాకుల మాలయ్యగారు, పురపాలక సంఘాధ్యక్షులు, పైబిషపులను, పుష్పమాలాలంకృతులనగా జేసి వారికి పురపాలక సంఘము తరుపున స్వాగతపత్రము సమర్పించిరి.

శ్రీయుత నడింపల్లి సీతారామయ్యపంతులంగారు, స్వాగతపత్రము సమర్పించిరి.

తరువాత ఘనతచెందిన కిర్కెల్సు గారు ఈస్వాగతపత్రమునకు తమ కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించుచు, క్యాతలిక్ బిషనరీలను గూర్చి ప్రశంసనీయమైన వాక్యములన పల్కినందుకు తమ వందనములు మరి మరి తెల్పుచు, ఆంధ్రుల ఔన్నత్యమును, గుంటూరు పురవాసుల ఔదార్యమును గూర్చి ప్రశంసించిరి.

బెంగుళూరు బిషపు పతకమూరి ధామసు, నెల్లూరు బిషపు చౌటనుగారు కూడా మాటలాడిరి. తరువాత క్రొత్తబిషపు ఇగ్నేమసుగారు తెలుగులో కొంచెమునేపు మాట్లాడిరి. అందఱును గుంటూరు పురపాలక సంఘమును ఆశీర్వదించిరి.

శ్రీయుత శంకరాపూర్ణచంద్రరావుగారి వందనముతో సభ ముగిసెను.

విందు

తరువాత సాయంకాలము 6-30 ఘంటలకు ఘనతచెందిన బిషపుగారి భవనరాజులో గుంటూరులో చేరిన పెద్దలకు, కొత్తగా పట్టాభిషేకమొందిన ఆంధ్రపాత్రులు ఇగ్నేమస్ గారి గౌరవార్థము "టీ" పార్టీ యొసంగబడెను. ఘనతచెందిన కిరికెల్సు ఇతర బిషప్పులు, బాజబైరి.

గుంటూరుకు కాతలికు కళాశాల

"టీ" పార్టి అనంతరము ఆంధ్రవిశ్వవిద్యాలయపు వైస్‌ఛాన్సలరు శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారు మాట్లాడుచు క్యాతలిక్ పూజారివర్గమునుండి ఇద్దరు ఆంధ్రపుత్రులను గుంటూరు, బెంగుళూరు, బిషప్పులుగా నియమించుట ముదావహమనియు, ఆంధ్రదేశములో క్యాతలిక్ మతమునకు చెందిన అధికారవర్గమువారు "కళాశాల" స్థాపించవలెనని కోరిరి.

బెంగుళూరు బిషపు ధామసుగారి కూట్లాడుచు, ఆంగ్రులు, ముఖ్యముగా హిందూమతస్థులు తమ మతమువారికి చూపిన గౌరవమునకు, ఆదరమునకు తమ వందనము లర్పించుచు, అచేవిగ్రహముగా యికమీదట "స్వతంత్ర భారతదేశములో" క్యాతలికులు అల్పసంఖ్యాకులైనను, తమయెడల సోదరభావముజూపవలె నని కోరిరి. ప్రపంచ మానవకోటికి "క్యాతలికు మతము" చేసిన సేవనుగూర్చి మాట్లాడిరి.

శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారు చేసిన సూచన తప్పక ఆచరణలో పెట్టవలెననియు, "క్యాతలిక్ కళాశాల" యుద్ధానంతరము ఆంధ్రదేశములో స్థాపించుటకు ప్రయత్నించెదరని నుడివిరి.

క్రొత్త బిషపు ఇగ్నేమసుగారి వందనములతో సభ ముగిసెను.

28 వ తేదీన ఫిరంగిపురములో ఇగ్నేమసుగారు కట్టాభిషేకమొందిరి. ఈక్రొత్త బిషపుగారు స్వగ్రామము కడపజిల్లాలోని పల్లెటూరు. వీరు గొప్ప పండితులు.

ఆంధ్రరాష్ట్రవిద్యార్థిమహాసభ

గుంటూరు, అక్టోబరు 31:—

19 వ ఆంధ్రరాష్ట్ర విద్యార్థిమహాసభ నవంబరు 12,13,14 తేదీలలో గుంటూరులో జరుగనున్నది. మహాసభకు శ్రీ పువ్వలపల్లి సుందరయ్యగారు అధ్యక్షులుగాను, మోహనకుమారమంగళంగారు ప్రారంభకులుగాను, కాశీపట్నం కొండయ్య, అడవి బాపిరాజు, తాపీ ధర్మారావుగార లుపన్యాసకులుగాను వచ్చుటకు అంగీకరించినారు.

భీమవరం పంచాయతీ బోర్డు

భీమవరం, అక్టోబరు 30:—

నేటి దినం జరిగిన భీమవరం పంచాయతీ బోర్డు సమావేశంలో పాకీవారికి కరవు భత్యము ఇచ్చుటకు వీలులేదని తీర్మానింపబడెను. కరవు భత్యముల కోరుచు ఇటీవలనే పాకీవారు సమ్మె జరిపియుండి మధ్యవర్తుల కృషి ఫలితంగ ఆపివేసిరి. పంచాయతీ బోర్డు నిర్ణయం ఫలితంగ వారు మరల సమ్మె కట్టిన ఇప్పటికే కలరావల్ల పీడింపబడుచున్న ఈ ప్రాంతం ప్రజలకు మరింత ఇబ్బంది కలుగునని తలపబడుచున్నది.

పెద్దాపురం

మద్రాసు, నవంబరు 1 —

(581 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)	
క్రొత్తరకం మెషీన్‌పట్టు ఆఫీసురకం	
,, ,, ,,	76-12-0 77-0-0
జీరుసెవగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు కలది 1-కి చెక్కురకం	స్టాకులేదు
ఎక్సుపెల్లర్ (Inclusive of sales tax)	Rs. 172-0-0 178-0-0
పొంగాయనూనె 38 పౌనులు కలడబ్బా 1-కి	17-10-9
ఆముదము (బిలీ డిలివరీ) ఎక్సుపెల్లరర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు కలది 1-వరకం	205-0-0

తక్కెర

కాన్పూరు	43-15-8 46-5-0

బంగారు వెండి ధరలు

చెన్నపురి, నవంబరు 1:—		1-0 కం
పవరను 1-కి	(టోకు ధర)	53-12-0
పవరను 1-కి	(చిల్లర ధర)	54-0-0
పెట్లా బంగారు	(తులం)	78 0
గోల్డు మూసా తు 1-కి		77-0-0
సీసవెండి తులము 100-కి	(రెడి)	119 8 0
కండి తులం 1-కి		1 3-6

స్వదేశీ మిల్లు నూలు

మదరాసు, నవంబరు 1:—

జపాను పట్టుపరికనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ. పై.
64/2 నిప్పాన్ చలవరకం	35-4-0
సుధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	16-0-0
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదరంగు	10-10-0
50 నెం (5పౌనులు) బూడిదరంగు	20-0-0
40 నెం (5 పౌనులు)	28-4-0

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

40 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	15-6-0
30½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	15-8-0
40 నెం కామధేను (10 పౌ)	20-11-0
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
50 నెం పయనీరు (5 పౌ)	21-4-0
40 నెం కొత్తారి	స్టాకులేదు
50 నెం ధనలక్ష్మి (5 పౌ)	20-3-0
30 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	20-3-0
40 నెం. పయనీరు (5 పౌనులు)	30-0-0
30 నెం.	28-4-0
100 నెం. పయనీరు ,,	స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	,,
38 నెం (10 పౌ)	17-12-0
40 నెం ,,	18-4-0
32 నెం ,,	19-4-0

ధర్మవరం తాలూకాలో అడ్వైజర్ల పర్యటనము

ధర్మవరము, అక్టోబరు 31:—

మద్రాసు ప్రభుత్వపు అడ్వైజర్ శ్రీ ఎస్. రామమూర్తిగారును, శ్రీ హుద్దు దొరగారు మూడుదినములక్రింద నీ యూరువచ్చి యీ ప్రాంతములందు ఖిమపరిస్థితుల బరిశీలించి నిన్న మధ్యాహ్నము వెళ్లిరి. పీనంట జిల్లాకలెక్టరు శ్రీరామచంద్రమూర్తిగారు, కలవుపనల కలెక్టరు శ్రీ అనుగ్రహాచలముగారును ఉండి విషయముల వివరించిరి. ఈ తాలూకాలో దర్మవెట్ట, పోలేపల్లి ఖిమకేంద్రములను కనుక్కలయందున్న ఖిమకేంద్రమును హ్యాయిదింటికి మార్చి యిచటి ఖిమకేంద్రమును ముంగారువర్గములవచ్చు వరకు నుంచుట కధికారు లభిప్రాయపడినట్లు తెలిసినది.

శ్రీ కన్నెగంటి సూర్యనారాయణ మూర్తిగారి విడుదల

తెనాలి, అక్టోబరు 30:—

తెనాలితాలూకా నందివెలుగు వాస్తవ్యులు కాంగ్రెసు ప్రముఖులును ఆంధ్ర శ్రీ కన్నెగంటి సూర్యనారాయణ మూర్తిగారి జబ్బుగానున్న కారణమున మూడు మాసములు పెరోలుపై విడుదల గాబడి నిన్నటి రోజున తెనాలికివచ్చి వారి స్వగ్రామమగు నందివెలుగునకు వెళ్లిరి.

తెనాలి మునిసిపలు సంఘం

తెనాలి, అక్టోబరు 30:—

తెనాలి మునిసిపల్ 10 వ వార్డులో కవున్సిలర్ పదవి ఖాళీ వడినందున పదవి పదవికి శ్రీ ఉపద్రష్ట వేంకటరామయ్యగారు నామినేషన్ దాఖలుచేసిరి. పోటీ లేనందున శ్రీ ఉపద్రష్ట వేంకటరామయ్యగారు తెనాలి మునిసిపల్ సభ్యులుగా ఎన్నికయిరి.

తెనాలి

అక్టోబరు 30:— తెనాలి పోలీసువారు పోర్టులో నిన్నటి రోజున చేపలు పట్టువలయనుచు రాపుపాలెం శ్రీ చింతలనేని శివరామయ్యగారు ప్రారంభించిరి. పోర్టు అధ్యక్షులు శ్రీ సహకార శిరోమణి కొమ్మూరి కాశీవిశ్వనాథంశెట్టిగారు వందనము లర్పించిరి.

R.

ఒక గృహస్థు రేషనుకార్డును తన ఎస్టాబ్లిష్‌మెంటుకు వాడినందుకుగాను ఒక హోటల్ ప్రొప్రయిటరుకు అక్టోబరు 26 వ తేదీన రు 200 లు జుల్మానా విధింపబడెను.

గొప్ప భారతీయ తాంత్రికయోగి

జ్యోతిష్కుడు, హస్త సాముద్రికుడు

ఆరవజార్జి చక్రవర్తిగారిచే, గొప్పగా ప్రశంసింపబడినవారు



రాజ జ్యోతిషి, జ్యోతిష - శిరోమణి, పండిత రమేశచంద్ర భట్టాచార్య, జ్యోతిషార్ణవ, ఎం. ఆర్. ఎ. ఎస్. (లండన్) అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన వారు, ప్రపంచ ఖ్యాతిగాంచిన అఖిల భారత జ్యోతిష శాస్త్రసంఘ అధ్యక్షులు, ప్రస్తుతం కలకత్తాలో నున్నారు.

జ్యోతిషం ద్వారా భవిష్యత్తును చెప్పుటలో పీఠికగల శక్తి, దుష్టగ్రహాల బలమును రూపుమాపువారి అద్భుత విధానాలు, వ్యవహార చిక్కులలో జయము కలుగునట్లు చేయువారి శక్తి, క్షయ, ఉబ్బసము, మూలవ్యాధి, అతిమూత్రం, ఇంద్రియవ్యాధులు, కష్టతమమైన మానసిక వ్యాధులు, మూర్ఛ, అపస్మారము, తదితర అన్నిరకాల స్త్రీలవ్యాధులు—వంధ్యత్వము, బాధకరమైన ఋతువ్యాధులు వగైరా మొండివ్యాధులను నయము చేయుటలో వారి అమేయప్రభావము, జగద్విదితమే.

ఇండియాలోని ఎందరో పరిపాలనాధికారులు, హైకోర్టు జడ్జీలు, డివిజన్ కమీషనర్లు, అడ్వకేటు జనరల్సు, నవాబులు, రాజాలు, మహారాజులు మున్నగువారు, ఇంగ్లాండు, అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, చైనా, జపాను, మొదలుగాగల దేశాలలో విశ్వవిఖ్యాతులైన మహాపురుషులు, యీ పండితుని అద్భుత కార్యాలకు స్వయంగా ప్రశంసా పత్రముల నొసంగి యున్నారు.

జ్యోతిషము, హస్త సాముద్రికము, తాంత్రిక క్రియలలో వీరి ప్రభావాన్ని పరీక్షించిన కొందరి ప్రముఖుల పేర్లు.

ఆల్‌వర్ మహారాజులుగారు; రాజాబహద్దర్, బర్కి మేడి; బరిస్సా అస్సెంబ్లీలోని ఒక గౌరవసభ్యుడు; హింజోలీ మహారాజకుమార్; మహారాజ సర్ మన్మథనాథరాయ్ చౌదరి, జైట్ ఆఫ్ శాన్‌తోష్; గౌ॥ ప్రధాన న్యాయమూర్తి సర్ మన్మథనాథముఖర్జీ, జైట్ ఆఫ్ కలకత్తా హైకోర్టు; గౌ॥ న్యాయమూర్తి సర్ మాధవన్ నాయర్ జైట్, ప్రిపీకౌన్సిల్; కుమార్ రామేంద్ర నారాయణరాయ్, సుప్రసిద్ధ బావాల్ కేసు న్యాయవాది; గౌ॥ ఎస్. సి. మిత్రా, ఎం. ఎ., బి. ఎల్. గారు, బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిలు ప్రెసిడెంటు; గౌ॥ పి. డి. రాయకోట్ గారు, బెంగాల్ ప్రభుత్వమంత్రి; ఖాన్‌సాహెబ్ మోతాహర్ హుస్సేన్ ఖాన్ బి.ఎ., గారు, ఎక్సైజ్ సూపరింటెండెంటు, రంగపూర్, ఇ. ఎ. ఆరకి, ఎం. ఎ., గారు, (కాన్‌టాబ్), జే. పి., ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు, కలకత్తా; చౌదరీమోతీం హుస్సేన్ (లాల్‌మే) ఎం. ఎల్. సీ; కెప్టెన్ పి. ఎస్. పి. ఉన్నెల్లా, అండమాన్; ఖాన్‌బహద్దర్ ఎం. కె. హుస్సాన్, సి. ఐ. ఇ., డిప్యూటి జనరల్ మేనేజరు, ఇ. ఐ. రైల్వే; కుమార్ సి. సింగ్ రాయ్, లోయ్‌సింగా, పాట్నాసంస్థానం; బి. జె. ఫర్మాండుగారు; ప్రాక్టర్ ఎస్. సి. & నోటరీపబ్లిక్, సిలోన్; జె. ఎ. లారెన్సు, ఒసాకా, జపాన్; అన్‌డ్రే టెంపిగారు, ఇల్లినాయిస్, అమెరికా; కే. రుస్‌పాల్ గారు, పాంగై, చైనా; ఇబాన్‌ముమి ఇటియాగారు, ఆఫ్రికా; ఆర్. ఎల్. దత్ గారు, సాలిసిటర్, కలకత్తా; పి. కె. మిత్రాగారు, సాలిసిటర్; మహారాజకుమార్ పి. ఎస్. రాయ్ చౌదరి, బి. ఏ, కాంతోష్; స్పెయిన్, వైస్ కాన్సల్; బి. కె. రాయ్ గారు, బరిస్సా అడ్వకేటు జనరల్; రాయ్‌సాహెబ్ ఎస్. ఎం. జాన్, సుంజ్‌హార్ సంస్థానపు హైకోర్టు జడ్జి; శ్రీమతి సరళాదేవి, ఎం. ఎల్. ఎ., బరిస్సాలో సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకురాలు; రాయ్‌సాహెబ్ హృదయబల్లవదే, కటక్ పోలీసు డి. ఎస్. పి.; శ్రీ భక్తలతికాదేవి, బరిస్సా అడ్వకేటు జనరల్‌పత్ని; ఎం. అజాం ఎం.ఏ. గారు, స్కూల్సు ఇనస్పెక్టరు, కటక్; చౌదరి శ్రీ హరికృష్ణ సమంతరాయ్, జమీందార్, కటక్; బి. కె. విశ్వనాథం ఎం. ఎల్. ఎ. గారు, జమీందారు, బరిస్సా; ఎస్. రంగాచారిగారు, ఉత్తరఆర్కాటుజిల్లాలో న్యాయవాది; ఎం.ఎస్. దాస్‌వేగౌడా, ఎం.ఎల్.సి.గారు, జమీందారు, రాయల్ మెయిల్ కంట్రాక్టర్లు, కొప్పకొండూరు, మైసూరు; టి.వి. రాజగోపాలంగారు, సెక్రటరీ, సిద్ధాశ్రమం, తిరుపూరు, మద్రాసు; జె. ఎస్. మతూర్, ఎస్. డి. ఒ. గారు, మాన్‌టగోమెరీ, పంజాబ్; ప్రొఫెసర్ అమరేంద్రప్రసాద్ మిత్ర, ఎం. ఎ. పి. ఆర్. ఎస్. గారు, బల్లిగంజి, కలకత్తా; టి. వి. కృష్ణన్ గారు, కొచ్చిన్ సంస్థానం; ఎస్. నరసింహం, బి. ఎ. ఎల్. టి. గారు, బెజవాడ; పాండే చంద్రభూషణ్ ప్రసాద్, జమీందార్, వరహరియా యెస్టేటు, బస్తి, యు. పి; బి. రామమూర్తిగారు, ఇన్‌కంటాక్సు ఆఫీసు, అనంతపురం, మదరాసు; ఆర్. వెంకటసుబ్బయ్యగారు, జిల్లామునసబుకోర్టు, వోల్సీట, మద్రాసు; వీరి అద్భుతజ్యోతిష శాస్త్ర పాండిత్యమును, శక్తిని స్వయంగా యెరిగియున్నారు.

నిరాశచెందిన వారందరు, పండిట్ జీయాక్కు జ్యోతిషప్రభావాన్ని పరీక్షించి చూడవలసినదిగా కోరబడుచున్నారు.

సంలిర ఫలాలు రు 4/-సాధారణము, సవిస్తరంగా రు 8/-, సంలిరపు విశేషఫలితాలు రు. 20/-, జీవితమంతా రు. 75/- సాధారణం; సవిస్తరంగా రు. 150/-; హస్తసాముద్రికం జీవితమంతకూ రు.10/-, సాధారణం; సవిస్తరంగా రు.25/-; (సిరాతో వేయబడిన రెండు అరచేతిముద్రలు, అవసరమైన కాలం తెలుపవలెను). ప్రశ్నలు (ఒక్కొక్కటి) రు. 2/- నుంచి రు. 25/-ల వరకు. జ్యోతిషపు ఛార్జీలు, ప్రత్యేకతాయిత్తుల ఖరీదులు, పోస్టేజి 0-12-0 లు సహా ముందు గా చెల్లించవలెను.

3 అద్భుతమైన తాయిత్తులు (గ్యారంటీ.) గుణంతెలియా—డబ్బు వాపసు.

ధనద కవచం లేక రోత్సుచైల్డు తాయెత్తు

దీనిని ధరించినవారు తొద్దిక్రమతో అధికధనాన్ని ఆర్జించగలరు. ఎప్పుడైనా, దేన్నిగురించైనా తలచుకున్నంతే మాత్రాన, అది, నిరాలస్యంగా చేకూరుతుంది. లక్ష్మీదేవి వారి యింట్లోనే చిరస్థాయిగావుండి, పుత్రసంతానం, సంపద, దిగ్విజయము, పేరు ప్రతిష్ఠలు చేకూర్చును. దరిద్రుణ్ణి రాజుగాజేయును. వెల రూ. 7-10. ప్రత్యేకపుది, శీఘ్రప్రయోజనాన్ని కల్గించగల ప్రభావంగలది. రు. 29-11-0.

బగలముఖి కవచం

ఇది మీశత్రువులను జయించుటకు తోడ్పడును. అంతేగాక దీనిని ధరించినవారు తమ శోకికలను పొందుదురు. సివిలు, క్రిమినల్ వ్యాజ్యములలో గెల్వొందుదురు. దీనిప్రభావం అమేయం. అంగారకుడు వక్రించినప్పుడు అమోఘంగా పనిచేయును. అపాయములకు రక్షణ. వెల రూ. 9-2. ప్రత్యేకపుది శీఘ్ర ప్రయోజనాన్ని కలిగించేది రూ. 34-2-0 బావాల్ కేసును గెలిచిన బావాల్ కుమార్ యీ కవచాన్ని ధరించిరి.

వశీకరణ (మోహినీ) కవచం

ఈ కవచ ప్రభావంవల్ల దీనిని ధరించినవారు ఉద్యోగంలో, అభివృద్ధి, అధికారుల ప్రాపకము పొందగలరు. అంతేగాక, అందరు చెప్పుచేతలలో నుండుదు. వెల రూ. 4-9. ప్రత్యేకపుది, సత్వర ప్రయోజనకారి. రూ 34-2-0.

ALL INDIA ASTROLOGICAL & ASTRONOMICAL SOCIETY (Regd.

అఖిలభారత వాతావరణం

పూనా, నవంబరు 1:—

(1) అత్యధిక (2) అల్పోష్ణములు (3) గడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు అక్టోబరు 28 వ తేదీ ఉదయం 8 గం॥ వరకు లెక్కలు దినవ ప్రకటింపబడియున్నవి.

	(1)	(2)	(3)
అలహాబాదు	89	68	0
బొంబాయి	98	74	0
కలకత్తా	87	71	0
కాన్పూరు	89	9	0
కటకం	89	70	0
డార్జిలింగ్	61	50	0
ఢిల్లీ	89	59	0
దేరా డన్	82	54	0
జబోబాబాద్	97	66	0
కరాచి	95	75	0
లాహోరు	88	54	0
లక్నో	90	58	0
మదరాసు			0
నాగపూరు	87	61	0
పాట్నా	88	67	0
పెషావరు	86	57	0
షిల్లాంగ్	78	0	+
సిమ్లా	64	47	0

కీ॥ శే॥ కాశీనాథుని
నాగేశ్వరరావుగారు
టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన
శ్రీమద్భగవద్గీత
(తృతీయ ముద్రణము)
వెల రూ 2-0-0.
ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0 పంపిన కాపీని అన్ రిజిస్టర్డు ద్వారా పంపబడును. వి. పి. ద్వారా పంపబడవు.
వలయువారు
ఆంధ్ర గ్రంథమాల,
పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, నడుమునొప్పి, ఋతు సంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి
నిత్య సింధూరము
మంచి బలమును కలుగజేయును
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.



మదరాసు రేడియో

(2-11-1943 మంగళవారం)

(వి. యు. యం. 211 మీ) ఉ. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 ప్రయోగ వర సింహశాస్త్రి.

మ. 1-0 స్త్రీలకై తమిళమునప్రసారం. 1-40 రికార్డులు. 2-10 సుందరితంపి. 2-20 హైస్కూళ్లకై ప్రసారం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం 5-0 రికార్డులు. 5-30 యస్. లక్ష్మయ్య నాయుడు (మురళి) 6-15 రికార్డులు. 6-45 జంత్రసమ్మేళనం. 7-0 సుందరితంపి. 7-45 తమిళమున ప్రసంగం. 8-0 కివలూరు మీనాక్షిసుందరంపిళ్లై (గాత్రం), టి. బాలసుబ్బరాయలు (ఫిడేలు), ఏ. కృష్ణన్ (మృదంగం), యస్. వి. యస్. నారాయణన్ (కంజీరా) 9-45 యుద్ధవిషయాల పూర్వి ప్రసంగం. 10-0 నుండి 10-30 యస్. లక్ష్మయ్యనాయుడు (మురళి)

(60-98 మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో పలె.

(41,27 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో పలె. 2-5 తెలుగులో వార్తలు.

(48.78 మీ.) సా. 4-30 నుండి 6-0; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో పలె. 7-0 యుద్ధయత్నము - డి. వెంకటరావుచే తెలుగుప్రసంగం. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-15 మదరాసు 1 లో పలె.

(60.98 మీ) రా. 9-30 రికార్డులు. 9-45 నుండి 10-30 మదరాసు 1 లో పలె

పంటచెరకు రేషనింగు

పక్షమునకు సరిపోవునరకు నిలువ

మదరాసు, నవంబరు 1:—

"మదరాసు నగరంలో పంటచెరకు రేషనింగు స్కీమును ప్రభుత్వంవారు పరిశీలించుచున్నారు. స్కీము తయారు కాగానే అమలుజరుపబడును. బియ్యం రేషనింగు, కిరసనాయిలు రేషనింగువలన యిబ్బంది తొలగినట్లే పంటచెరకు రేషనింగుకూడ అమలుజరిపిన అన్ని యిబ్బందులు తీరినట్లే నంచవచ్చును." అని అగ్రైజరు రామమూర్తిగారు నేడు పత్రికా ప్రతినిధులతో సూచ్చటించుచు చెలిపిరి. ఇక్కట్టు తొలగుటకు ప్రజలెట్లు తొందరపడుచున్నారో ప్రభుత్వం కూడ అట్లే తొందర పడుచున్నదని చెప్పిరి.

సెప్టంబరులో మదరాసునకు 12000 టన్నుల పంటచెరకు దిగుమతి అయినది. అక్టోబరులో రవాణా సౌకర్యములకు అలవాటు కలిగినందున 4000 టన్నులకన్న తక్కువగనే దిగుమతి అయినది. ఈ నెలలో పూర్తిగా 12000 టన్నులు తెప్పించుటకు యేర్పాటు చేయుచున్నారు. ఇకముందు ప్రతినెల ఆ మాత్రం తెప్పించి సరిగా పంచిపెట్టెంచెదరు. కర్రల రేషనింగు వచ్చిన పదవ 15 రోజులకు సరిపడ్డ 6000 టన్నుల వరకు నిలవయం దుంచబడును.

కిరసనాయిలు దుకాణాలు మదరాసులో 80 నుండి 120 వరకు పెంచబడినవి. ఉదయం కూడా తెరచి యుంచుటకు ఉత్తరవులు చేయబడినది.

దత్తమండలాల కరువుతగ్గుట

దత్తమండలములందు జొన్నలు రాగులు సగయిరా గ్రొత్తపంటలు మార్కెటులోనికి వచ్చి దిగుమతి అయిన సరకుధరలకన్న తక్కువధరలకు విక్రయించబడుచున్నది. కనుక అక్కడ పరిస్థితులు సంతృప్తికరంగా నున్నవని గతవారం ఆ జిల్లాలయందు సంచారంచేసివచ్చిన, అగ్రైజ్ జరు రామమూర్తిగారు విలేఖరులకు చెలిపిరి. కరవుసహాయ కేంద్రములు కొన్ని మూసివేయబడును, అవసరం తగ్గిపోయినాక మిగిలినవిగూడ మూసివేయబడును.

పశువుల మేతకై 7000 టన్నుల ప్రత్తి విత్తులు మధ్యరాష్ట్రములనుండి తెప్పించుటకై ప్రభుత్వంవారు యేర్పాటుచేసిరి. అవి ప్రత్తిమొక్కలుగా నాటుటకు వీలులేకుండు జిల్లాలకు మాత్రమే యెగుమతి చేయబడును.

దేశరక్షణ ఋణాలకు గ్రామాలలో సామూదాయిక చందాలు

మదరాసు ప్రభుత్వమువారిటుల చెలుపుచున్నారు:—

పట్టణ ప్రాంతాలలోను గ్రామాలలోను ప్రజలవద్దగల ఆధికధనమును సాధ్యమైనంతవరకు దేశరక్షణఋణాలలో జమకట్టునట్లు చేయుటకు ప్రభుత్వం ఉద్దేశించియున్నదని తి జూలై 16 వ తేదీ ప్రభుత్వము దలిపెను. ఆ జిల్లాలోని ప్రజలు తమ స్వలాభానికి అదనముగా నుండే పైకము యిట్లు డిఫెన్సు ఋణాలలో కట్టునట్లు చేసే పని యిప్పుడు సాగుచున్నది.

దీనికి అనుబంధంగా యీ క్రింది మరొక పద్ధతినికూడా అనలంబించుటకు ప్రభుత్వ నిపుడు నిశ్చయించి యున్నది. గ్రామాలలో సామూదాయిక వనూర్లు చేసి వాటిని డిఫెన్సు ఋణాలక్రింద జమకట్టి యుద్ధానంతరం వడ్డీతోసహా ఆమొత్తాలను ఆయాప్రాంతాలలో ఆసుపత్రులు, మాతృశాలలు, బళ్లు, కొత్తరోడ్లు, వంతెనలు మొదలగు ప్రయోజనమగు పనులకు వెచ్చించబడును. ఇట్టి స్కీము యిప్పటికే సంయుక్తరాష్ట్రములో బాగాపనిచేస్తున్నది. ఈరాష్ట్రంలో కూడా అట్టి ఏర్పాటు బాగా పనిచేయు పనియే ప్రభుత్వం ఆశిస్తున్నది. ఆయాజిల్లాలందలి డిఫెన్సుఋణాల ఉపసంఘాలు, తాలూకా యుద్ధకమిటీలు యితరసంస్థలు యీపనిని చేయగలవు.

రాకపోకలు

సర్ ఆర్. కే. షణ్ముగంచెట్టి కి. బ. సి. యస్. రత్నసభాపతి మొదల్యారుగార్లు కొయంబత్తూరునుండి నిన్న చెన్నపురికి వచ్చిరి.

కొరగృహముల ఇన్‌స్పెక్టరు జనరలు లె॥ కి॥ జి. యస్. గిల్‌గారు నిన్నరాత్రి తిరుచినాపల్లికి వెళ్లిరి.

మద్రాసు క్రొత్త మేయరు ఎవరు?

ముస్లిము సభ్యులలో సంప్రదింపులు

మదరాసు, నవంబరు 1:—

మదరాసునకు క్రొత్తమేయరు యీసారి ముస్లిముసభ్యులలో నొకరెన్నుకొనబడవలసియున్నది. ఇందునుగూర్చి ముస్లిము కాంగ్రెసు సభ్యులలోను, యితర ముస్లిము పెద్దలలోను ఆలోచనలు జరుగుచున్నవి. కాంగ్రెసుసభ్యులను ముస్లిములలో డా॥ నియంతుల్లాగారు ఎక్కువ అనుభవం గలవారు. పెద్దలు సి. హెచ్. సిబతుల్లాగారు ముస్లిములలో పలుకుబడిగలవారు. పిరిదువురిలో పోటీ జరుగవచ్చును.

డా॥ నియంతుల్లాగారు కొంతకాలం కాంగ్రెసుపక్షంలోనుండినవారు. పిరిదువురి పోటీ తప్పించుటకై స్త్రీ సభ్యురాలను ఖుదీజయాసుబహానేసు (శ్రీ॥ శ్రీ॥ మంత్రి యాకూబుహాన్సేసుగారి సతిని) అభ్యర్థినిగ నిలపుటకు ప్రయత్నములు జరుగుచున్నవని తెలియుచున్నది. ఆమె ఎన్నుకొనబడినచో మదరాసు అంతకు మేయరుగ ఎన్నుకొనబడిన మొదటి స్త్రీ యామెయే అగును.

రేపు సాయంకాలం ముస్లిము పెద్దలు సమావేశమయి యీ విషయం చర్చింతురు.

ఎన్నికకు అభ్యర్థిని నిలుప ముస్లిము కాంగ్రెసుమను సభ్యులసభ 5 వ తేదీన, కాంగ్రెసుమను సభ 9 వ తేదీన జరుగును.

వంగరాష్ట్రంలో దుర్భర క్షామపరిస్థితులు

కలకత్తాలో ఆకలిచావులు

కలకత్తా, అక్టోబరు 31:—

కలకత్తా ఆసుపత్రులలో శనివారం 91 మంది క్షుద్రోగులు మరణించిరి. 198 క్రొత్త కేసులు చేర్చుకొనిరి. 59 గుర్తి బయటపడ జంపిరి. హిందూ సత్కారసమితి, అంజుమాన్ సమితివారలు 120 అనాథప్రేతలకు సంస్కారము జరిపిరి.

వార్దవాన్ ప్రాంతస్థితి

బాంకురా ప్రాంతములో ఆహారలోపంవల్ల అనేకమంది ప్రతిదినమూ మరణించుచున్నారని అమృతబజార్ పత్రిక ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు. కట్టెల కొరతవల్ల శవములన్నిటిని కలిపి దహనము చేయుట జరుగుచున్నది. కొన్ని సందర్భములలో నదిలోగూడా శవములను త్రోసివేయుట తటస్థించుచున్నది. హుగ్లీజిల్లా బేరాలో అంత్యక్రియలకు ఖర్చులు హెచ్చుటచే శవములను నదిలో త్రోసివేయుటతప్ప ప్రజలకు గత్యంతరము లేకున్నది. రోజూ కలరావల్ల మనూచివల్ల ఆరేడుగురు మరణించుచున్నారు.

మైమన్‌సింగులో ధరల కంట్రోలు

ఇటీవల ప్రభుత్వంవారు యేర్పాటుచేసిన అమ్మకం కాట్లలో బియ్యం అయిపోయినందున రేషన్ కార్డులున్నవారికి గోధుమపిండి మాత్రము ఇచ్చుచున్నారు. కంట్రోలు ధరలకు బజారులో బియ్యం ధాన్యం ఎక్కడా లభించటంలేదు. బెంగాలు వ్యవసాయమంత్రి ఈ పట్టణమునకు వచ్చినపుడు ఒకసమావేశము జరిపెను. తిండిలేక ప్రజలు చచ్చిపోతూండగా తమజిల్లానుంచి నిల్వ జిల్లాగ ఎట్లా పరిగణించారయ్యా అని ఒక పెద్దమనిషి అడుగగా తమదగ్గరవున్న లెక్కలనుబట్టి అని జిల్లామేజస్ట్రేటు సమాధానం చెప్పెను. ప్రజాబలరాలకు తగినంత సప్లయిలు ప్రభుత్వం పంపగలిగితేతప్ప ధరల కంట్రోలు ప్రయోజనంలేదని సభకు వచ్చినవారు చాలామంది చెప్పారు.

ప్రధాని వర్తమానం

బంగ్లప్రధాని సర్ నాజిముద్దీన్, సప్లయిల మంత్రి సుహారవర్దీలోనూ, అ. కా. ముస్లిం లీగు కార్యదర్శి నవాబ్ జాదాలియా కత్ అలీఖాన్‌తోను బర్ద్వాన్ జిల్లాలోని స్థితిగతులను విచారించటానికి పర్యటించారు. బర్ద్వాన్ టౌన్‌హాలులో జరిగిన సభలో ప్రధాని మాట్లాడుచూ ప్రజా సహకారాన్ని అర్థించాడు.

రష్యా యుద్ధం

(1-వ పేజి తరువాయి)

పోరాటంలో జర్మనుసేనలకు చాలానష్టం కలుగుచున్నది. ఒకరంగంలో ఒకపోరాటంలో జర్మనులకు 16 టాంకులునష్టమయ్యెను. వేయిమంది సైనికులు హతులైరి.

నీప్రోపెట్రోవ్‌స్కుకు నైరృతిగా 80 మైళ్ళదూరంలో నీపరునదికి ఉత్తరదిగానున్న మోక్రాయిమారా యొద్దున పెక్కుదినములనుండియు తీవ్రపోరాటం జరుగుచుండెను. ఇచట జర్మనువైపు బాంబరువిమానాలు ఇప్పుడు హోరెత్తి పోరాడుచున్నది. కానిరష్యనువైపు బాంబరువిమానాలు జర్మను సైనికశ్రేణులున్న ప్రాంతంలోని రైలు జంక్షనులపై బాంబులు వేసి ధ్వంసం చేస్తున్నాయి.

గెనిచెస్కు ఆక్రమణ

గెనిచెస్కును రష్యనుసేనలు ఆక్రమించిన పిమ్మట అచటినుండి, సివాషునదీ తీరంవద్ద ఇప్పుడు యుద్ధం సాగించుచున్నది. మెలిటోపోలు నుంచి క్రైమియాకు పోవు రైలుమార్గము మీద గెనిచెస్కు చాలా ముఖ్యమైన పట్టణము.

కొన్ని రష్యనుసేనలు వెరికోపును సమీపించుచున్నవి

పెరికోపుకు 23 మైళ్ళదూరంలో ఉన్న ఆస్కానియానోవాకు రష్యనుల ముమ్మొన సేనలు కొన్ని ముందంజవేసి పోయిచేరినవి.

క్రివాయిరోగుకొరకై యుద్ధం

క్రివాయిరోగుమీదకు పోవుటకై రష్యను విమానాలు అచట తీవ్రంగా విమానయుద్ధం చేస్తున్నవి. ప్రతిదినం 20 మొదలు 30 విమాన పోరాటములు జరుగుతున్నవి. జర్మనుసేనలు గోడకట్టినట్లుగా నిలుపబడి ఎదిరించి పోరాడుచున్నవి. ఈ పోరాటంలో జర్మనుసేనలు చాలా దేహక్లేశమును మనఃక్లేశమును కూడ భరించుచున్నవి. వేసంగిలో రష్యనులు కనివిని యెరుంగని బ్రహ్మాండమైన దండయాత్ర సాగించిరి. అప్పటినుండియు రష్యా దక్షిణ రంగంలో 12 వేల టాంకులు ధ్వంసమైనవి.

ఇటలీనుండి రష్యాకు నాజీసేనలు

జర్మనులు, ఉత్తర ఇటలీనుండి కొన్ని పటాలములు నుపసంహరించుకొని వానిని రష్యా రంగమునకు పంపుచున్నారను వార్త నిజమేనని, స్టాక్‌హోం నందలి సెంస్కాడాన్లాబ్‌డెట్ పత్రిక ప్రకటించుచున్నది. మిలాన్ నుండి, జర్మను సైనికుల నీకూచుకొని ఎనిమిదిరైళ్లు రష్యాకుపోయెనని ఆ పత్రికయొక్క బెర్నునగరమందలి విలేఖరి తెలిపెను.

జర్మనులు క్రైమియానుండి సేనల నుపసంహరించుకొనుచున్నారని మరియొక పత్రికకు జూరిచ్‌నుండి వార్త వచ్చినది,

రష్యాలో తమ ప్రతిఘటన రాను రాను బలసుచున్నదని జర్మను అధికారులు చెలుపుచున్నారు. కాని రష్యనుసేనలు ముందునకు వచ్చుచున్నవనియు, జర్మను పంక్తుల చీల్చుకొని బాల్కన్లను రాజ్యములు ప్రవేశింపసిద్ధముగ నున్నవనియు ఒకానొక జర్మను పత్రికావిలేఖరి వ్రాసెను.

మాస్కో, అక్టోబరు 31:—

నిన్న రష్యాలోని అన్ని రంగాలలోను 93 జర్మను టాంకులును, 28 జర్మను విమానాలు ధ్వంసమైనవి.

తాల్వాడేకేసు

అప్పీలుకు ఫెడరల్ కోర్టు అనుమతి నిరాకరించెను

న్యూఢిల్లీ, నవంబరు 1:—

తాల్వాడేకేసులో ప్రీవీ కౌన్సిలుకు అప్పీలు చేయుటకు అనుమతి యొసంగవలెనని బొంబాయి ప్రభుత్వమువారు కోరిన కోర్కెను నేడు ఫెడరల్ కోర్టువారు నిరాకరించిరి. తాల్వాడేగారు విడుదలచేయబడి యుండుటచే, ఫెడరల్ కోర్టుగారి రిఫరెన్సు ననుసరించి బొంబాయి హైకోర్టువారు కట్టడపట గావించిన నిర్ణయముపై అప్పీలుచేయు విషయమున యెట్టి ఉత్తరువు గావించుట అనవసరమని సూచ కోర్టువారు తలచిరి.



డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి.
ప్రకటన
బౌషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్నిమందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసివచ్చినది. మరియు జనరలుగ యిచ్చుచున్న రెండు అణాలు కమీషనునుకూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది. ఇట్లు,
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

వేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0
ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే ధరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసెడి.

పాత్రుడుగారి బాలసంజీవిని
లివర్, స్లీన్ జబ్బులను నివారించును.
డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,
నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ పేథి, తెప్పకుళం.

మద్రాసు & సదరన్ మహారాట రైల్వే కం॥ లి॥
(ఇంగ్లాండులో యిన్‌కార్పొరేటు కాబడినది.)
ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేమీద నున్న బిట్రగుంట రనింగ్ షెడ్డులో బొగ్గుపని 1943 నవంబరు 19 వ తేదీ మొదలు 1945 మార్చి 31 వ తేదీవరకు నిర్వహించుటకు టెండర్లు కోరబడుచున్నవి.

షెడ్డు	ఆఫీసరు
బిట్రగుంట మరియు 128/7 మైలులో స్టీం పంపుపద్ద కలిసి	డిస్ట్రిక్టు ట్రాన్సుపోర్టేషన్ సూపరింటెండెంటు (పవర్), ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, బెజవాడ.

లోగడ అనుభవం అవసరము. సెట్టు 1-కి రు. 8/-ల చొ॥న చెల్లించి సదరు ఆఫీసరుగారినుండి ఫారములు తీసికొనవచ్చును. ఈ మొత్తము తిరిగి వాపసు చేయబడదు.
టెండర్లు 1948 నవంబరు 18 వ తేదీ మధ్యాహ్నము 12 గం॥లకు మించకుండ పంపుకొనవలెను.
మద్రాసు 29-10-48
ఆర్. డి కే. మేనార్డు,
చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

అగ్ని, మోటారుకారు
భీమాకు
యునైటెడ్ ఇండియా
ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.
టెలిఫోన్: 4241
Grams: "UNIGEN"
పోస్టుబాక్సు: 1207.

ఉక్కు సరఫరాలు
టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ వారి సరకుల దొడ్డిలో, నాన్ స్టాండర్డు, చెడిపోయిన, లేకుముక్కలు అమ్మకమునకు వున్నవి. వాటిని కొను అధికారమునకు, దరఖాస్తులు దినవ అడ్రసుకు పంపుకొనవలెను.
డిప్యూటీ, ఐరన్ & స్టీల్ కంట్రోలరు,
ప్యారిస్ బిల్డింగు,
ప్యారిస్ కార్నర్,
మద్రాసు.
TATA
టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

మద్రాసు ఆఫీసు: 337, తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసు.

సరాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

గుఱ్ఱం మార్కు
అహ్మదాంజనము
బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది
అహ్మదాంజనం డిపో, చెంగుపూరు సిటి.

Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.